ANDHRA JYOTI Vijayawada. Regd. No. M. 148

ఉదయం [redacted] 12029 ★★

Telephone 1345

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

గంటకు నూరు మైళ్లు వెళ్లే రైలు

లండన్, మార్చి 11 — ఇక్కడ గంటకు నూరుమైళ్ళ వేగంతో పయనించే రైలును కనిపెట్టారు. ఇది 16 నుంచి 20 అడుగుల ఎత్తుగల రైలు కట్టపై పయనిస్తుందట. ఇది అంత వేగంగా పరుగెత్తుతున్నా, మేలిరకానికి చెందిన బ్రేకుకారు మంచివేగంతో ప్రయాణించేటప్పుడు వచ్చే ధ్వని కంటె పెద్దధ్వని రాదట.

సంపుటి 6 :: సంచిక 248 | విజయవాడ, మార్చి 12 1966 శనివారం | 6 పేజీలు :: 10 పైసలు

24 పరగణాల జిల్లాలో నాలుగుచోట్ల పోలీసు కాల్పులు

పశ్చిమ బెంగాల్ పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రకటన

గాంబియా విదేశాంగ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ హాజీ ఎన్‌జీ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకున్నప్పటి చిత్రం

బెల్ఘోరియా ప్రాంతంలో పోస్టాఫీసు దహనం: కలకత్తాలోకూడా చెదురు మదురుగా అల్లర్లు

కలకత్తా, మార్చి 11—

24 పరగణాల జిల్లాలోని బెల్ఘోరియా పోస్టాఫీసుపై దాడిచేసి విధ్వంసక చర్యలకు దిగిన ప్రదర్శకులను చెదరగొట్టడానికై పోలీసులు నేడు కాల్పులు జరిపారు. ఇదే జిల్లాలోని మరి మూడుచోట్ల కూడా కాల్పులు జరిగాయి.

దుండగులు బెల్ఘోరియా పోస్టాఫీసుకు నిప్పుపెట్టిన ఫలితంగా పోస్టల్ ఆస్తి పూర్తిగా నష్టమైనది. ఇతర ప్రాంతాలలో పోలీసు కాల్పుల సంఘటనకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు.

ఉదయం కొద్దిసేపు పరిస్థితి ప్రశాంతంగా వున్నట్టు కన్పించినా తొమ్మిది గంటల తరువాత ఉత్తర కలకత్తానుంచి, 24-పరగణాలు, హౌరా జిల్లాలనుంచి తిరిగి హింసా చర్యలు ప్రారంభమైనట్టు వార్తలు వచ్చాయి.

ఉన్నతస్థాయి పరిశీలన

నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్రంలోని శాంతి, భద్రతల పరిస్థితిపై సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి మంత్రులతోపాటు బెంగాల్ ప్రాంతం సైనిక మేజర్ జనరల్ ఎమ్. జి. దివాన్, రాష్ట్ర పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యు. ముఖర్జీ, కలకత్తా పోలీసు కమిషనర్ ఎ. కె. సేన్ ప్రభృతులు హాజరైనారు.

కలకత్తాలోని బెహ్లా ప్రాంతంలోకూడా పోలీసులకు తోడ్పడే నిమిత్తం సైన్యాన్ని నిలిపించినట్టు ముఖ్యమంత్రి శ్రీ సేన్ వెల్లడించాడు.

కలకత్తాలోను, జిల్లాలోను కూడా పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే వున్నదని శ్రీ సేన్ పేర్కొన్నారు.

గారిమా ప్రాంతంలో నేటి ఉదయం జరిగిన పోలీసు కాల్పుల ఫలితంగా ఒకవ్యక్తి గాయపడ్డాడని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

నేటి ఉదయం తొమ్మిదిగంటల వరకు ఒక్క బస్సుగాని ట్రాముకాని బయటకు రాలేదు.

నిన్నరాత్రి పెద్దఎత్తున హింసాకాండ జరిగిన ఉత్తర, మధ్య కలకత్తాలోని పరిస్థితిని అర్ధరాత్రికు అదుపులోకి తేగలిగినట్లు పోలీసులు నేటివుదయం ప్రకటించారు. ఈ ప్రాంతాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు అండగా సైన్యం పిలిపించబడిన విషయం పాఠకులకు విదితమే. ఈ ప్రాంతంలోనే నిన్న ప్రదర్శకులు రెండు పోలీసు శిబిరాలకు నిప్పుపెట్టారు. ప్రైవేటు కార్లపై కూడా వీరు దాడులు జరిపి విశేష నష్టం కల్గించారు. ఈ ప్రాంతంలో పరిస్థితిని అదుపుపేయడానికి నిన్న అశ్రు వాయువు, తుపాకీ భాష్పవాయు ప్రయోగం, ఆకస్మిక కాల్పులు జరిగాయి.

రైళ్ళకు అవరోధం

నగరంలోను, సమీపంలోను రైలుమార్గానికి, పంతెనలకు నిన్న విశేషనష్టం కలిగిన ఫలితంగా హౌరా, సీల్దా స్టేషన్లు రెండింటిలోను నేడు కూడారైళ్ళ రాకపోకలు సాధ్యం కాలేదు.

నగరానికి, విమానాశ్రయానికి మధ్య రాకపోకలు సరిగా సాధ్యంకానందున దమ్‌దమ్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు కూడా అంతరాయంకలిగింది. ఢిల్లీ, బొంబాయి లతోసహా వివిధ ప్రాంతాలకు వెళ్ళవలసిన విమానాలు మూడేసి గంటలు ఆలస్యంగా బయలుదేరాయి.

నేటి ఉదయం 9 గంటల అనంతరం దక్షిణ కలకత్తాలోని కొన్ని ప్రాంతాలలో ట్రాములు బైటకు వచ్చాయి.

నిన్నటి అల్లర్లతాకిడి ఈ ప్రాంతంలో ఎక్కువగా కన్పించలేదు. నగరంలోని మిగిలిన ప్రాంతాలలో ట్రాము సర్వీసులు ప్రారంభంకాలేదు. సీల్దా, హౌరాలమధ్య మాత్రం నేటి ఉదయం తొమ్మిది గంటల తరువాత బస్సుల రాకపోకలు నామమాత్రంగా ప్రారంభమైనవి. డైవర్లు, కండక్టర్లు డ్యూటీలోనికి వస్తే మరికొన్ని బస్సులను నడపడం సాధ్యంకాగలదని అధికారులు పేర్కొన్నారు.

జిల్లాలలో పరిస్థితి

నగరం దక్షిణంలో వున్న జాదవ్‌పూర్ చెప్లాలో స్వల్పసంఘటనలను మినహాయిస్తే 24 పరగణాలజిల్లాలోనూ, హుగ్లీ, అవన్ సోల్‌జిల్లాలలోనూ పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని చెప్పవచ్చును.

బాహుజతిన్‌కాలనీవద్ద నేటి ఉదయం ఒక పోలీసు జీపును ప్రదర్శకులు దగ్ధం చేశారు. బెహాలవద్ద ప్రైవేట్‌కార్లపై రాళ్ళనుడు వ్వడం జరిగింది. నిన్నరాత్రినుంచి ఈ ప్రాంతంలో పోలీసులు, సైనికులు గస్తీ తిరుగుతున్నారు.

హౌరా జిల్లాలోని సిబోర్ ప్రాంతంలో ఒక ట్రాముకు ప్రదర్శకులు నేటి ఉదయం నిప్పుపెట్టారు. అయితే వెంటనే పోలీసులు

(మిగతా 6 వ పేజీలో)

ఘనాకు గినీ సేనలు

సెకూటూరే సూచన

డాకర్, మార్చి 11—

శ్రీ సెకూటూరే నిన్నరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ గినీ తన సేనలను ఘనాకు పంపగలదని సూచించారు.

గినీ సేనలు ఘనాలో పోరాడవు. మంచే తమసొంత గడ్డపై పోరాటం జరపడమేనని ఆయన ఉద్ఘాటించారు.

పదవీచ్యుతుడైన ఘనా ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్‌క్రుమా గినీలో వున్నారు. ఘనా జాతీయ విమోచన మండలికి వ్యతిరేకంగా పోరాటం జరపడంలో ఆయనకు పూర్తి తోడ్పాటు నివ్వగలమని ప్రెసిడెంట్ సెకూటూరే ప్రకటనచేశారు.

ఘనాలో సైన్యం అధికారాన్ని హస్తగతం చేసికొని జాతీయ విమోచన మండలి నెలకొల్పిన సంగతి పాఠకులకు విదితమే.

దక్షిణ భారతంలో 1965లో 990 లక్షల కిలోగ్రాముల తేనెయీ ఉత్పత్తి అయిందని అంచనా వేసినట్టు కొచ్చిన్ వార్త.

హిందీభాషా ప్రాంతాలతో మరొక కొత్త రాష్ట్రం

ఏర్పరచాలని పంజాబ్‌లోని హరియానా, గిరిజన ప్రాంతాల ఎం. ఎల్. ఎ.ల విజ్ఞప్తి

చండీగఢ్, మార్చి 11—

పంజాబ్‌లోని హరియానా, గిరిజన ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై హరియానా ప్రాంతాన్నిప్రత్యేక హిందీరాష్ట్రంగా ఏర్పాటుచేయాలని, గిరిజన ప్రాంతాలైన కాంగ్రా, జులు, స్పితి, లహాల్ జిల్లాలను హిమాచల ప్రదేశ్‌లో విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

ఈ సమావేశానికి మాజీమంత్రి రామకిషన్ గుప్త అధ్యక్షత వహించారు. శిఖులకు మెజారిటీ ఉన్న రాష్ట్రం ఏర్పాటు కావాలనే పంజాబీ సుబాను ఏర్పాటుచేయాలని సిపారసుచేసిన కాంగ్రెసుకార్యవర్గం హరియానా, గిరిజన ప్రాంతాల భవితవ్యాన్ని గురించి యోచన వహించినందుకు ఈ సమావేశం విచారాన్ని వ్యక్తం చేసింది.

మాస్టర్ తారాసింగ్ విమర్శ

పంజాబీకుడా సమస్యపై కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానం తనకు సంతృప్తికరంగా లేదని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నిన్న ఇక్కడ అన్నారు. ఈ తీర్మానంలో దగా, మోసం చిహ్నాలు

ప్రతేసింగ్ విజ్ఞప్తి

పంజాబ్ ప్రజలు, ప్రత్యేకించి సిఖులు రాష్ట్రంలో సమైక్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి

(మిగతా 6 వ పేజీలో)

"పశ్చిమ బెంగాల్‌లో శాంతి స్థాపనకుప్రతిపక్షాలుతోడ్పడాలి"

లోకసభలో ప్రధాని ఇందిర విజ్ఞప్తి

కలకత్తా పరిసర ప్రాంతాలలో పరిస్థితిపై కేంద్ర హోం మంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11—

పశ్చిమ బెంగాల్‌లో ప్రశాంత పరిస్థితి నెలకొల్పడంలో ప్రతిపక్షంవారు సహకరించాలని పార్లమెంటు ఉభయసభలలోను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విజ్ఞప్తిచేశారు.

ఆహారధాన్యాల ఆందోళన సందర్భంగా తలఎత్తిన హింసాత్మకచర్యలు, అల్లర్లు అణచివేయడంలో ప్రతిపక్షాల సహకారం పొందడంలో కేంద్ర నాయకత్వం, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఎట్టి వెనుదీటులేని వైఖరిని అనుసరించబోరని ఆమె హామీ ఇచ్చారు.

లోకసభలో ఆసేతుహిమాచలమైన దృశ్యాలు, వాకౌట్ ప్రారంభమైన తరువాత ఆమె శోకం కలుగచేసికొని పై విజ్ఞప్తి చేశారు.

నిన్నటి సంఘటనలపై హోం శాఖ మంత్రి శ్రీ నందా ఒక ప్రకటన చేశారు.

"బెంగాల్ బంద్" సందర్భంగా సివిల్ అధికారులకు సైన్యాల సహాయాన్ని కోరవలసి రావచ్చునని ఇటీవల తాను పశ్చిమ బెంగాల్ సందర్శించినపుడు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తనతో చర్చించారని శ్రీమతి ఇందిరాగాంధి రాజ్యసభలో వెల్లడించారు. రైళ్ళను ముట్టడిస్తే సైన్యాలను నిలిపించడానికి తాను అంగీకరించానని ఆమె అన్నారు.

కలకత్తాలో ప్రారంభించిన ఉద్యమాలవంటివి ప్రారంభించడం సులభమేనని అయితే అవి వెంటనే శృతిమించివెయి జారిపోతాయని ఆమె అన్నారు. శాంతి భద్రతలకు ముప్పువాటిల్లి సామాన్య ప్రజా జీవితానికి ఆటంకం వాటిల్లినపుడు చర్యతీసుకోవడం చిక్కులతో కూడినదని ఆమె అన్నారు.

ఈ విషయాలను పరిష్కరించడానికి ఏదో ఒక మార్గాన్ని ప్రతిపక్షంతో కలసి

(మిగతా 4 వ పేజీలో)

లోకసభనుంచి విప్లవ్రకుణ

న్యూఢిల్లీ, మార్చి 11— పశ్చిమ బెంగాల్‌లోని తీవ్ర పరిస్థితిపై సభలో చర్చకు అనుమతిందరాదన్న ప్రభుత్వ వైఖరిపట్ల నిరసనగా నేడు లోకసభనుంచి కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలకు చెందిన సభ్యులు కొందరు ఇండిపెండెంట్‌ల ఆగ్రహంతో బైటకు వెళ్ళిపోయారు.

అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం

అసెంబ్లీలో పోలీసు పద్దుపై చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11—

సమాజం నుంచి అవినీతిని పూర్తిగా నిర్మూలించడంలో ప్రజలు సహకరించాలని రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

పోలీసుశాఖపద్దుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చిన సందర్భంలో మాట్లాడుతూ, అవినీతి వరులను పట్టుకొనడంలో ప్రజలసహకారం లభించడంలేదని ఆయన అన్నారు.

అవినీతి నిర్మూలనకు కృషిని మంత్రి శ్లాఘించారు.

మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ వర్లియన్ సామెతను ఉదహరించి నేరస్థుని పట్ల సానుభూతి చూపడమంటే, మంచివారి పట్ల క్రూరంగా వుండడమే కాగలదని చెప్పారు.

మతపార్టీల కార్యకలాపాలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని, ఈ పార్టీలవారు అనుచితంగా వ్యవహరిస్తే, తగువర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం వెనుదీయదని ఆయన హెచ్చరించారు.

నేరాలపై దర్యాప్తు జరపడంలో మరిన్ని శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు.

నారాయణపేట్ పరిసరాలలో దొంగరవాణాను అరికట్టే గస్తీ పోలీసు బృందాలు సమర్థంగా పనిచేస్తున్నవని చెప్పారు.

రాష్ట్ర పరిపాలనలో పెద్దమొత్తంలో విద్యుత్, ఏనుగులు, ఒంటెలు, గుర్రాల ద్వారా మహారాష్ట్రలోకి దొంగరవాణా జరుగుతున్న విషయాన్ని మంత్రి అంగీకరించారు.

పోలీసు ప్రధాన కార్యాలయాన్ని విజయనగరంనుంచి శ్రీకాకుళానికి ఒదిలివేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. హోం మంత్రి సమాధానం ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి ఒక ప్రకటనచేస్తూ, పోలీసు కానిస్టేబుల్స్‌కు ప్రత్యేక అలవెన్సు ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించినదని. ఈ విషయమై త్వరలో ఉత్తర్వులు జారీ చేయబడుతవని తెలియజేశారు.

ఎనిమిదికోట్ల 64 లక్షల రూపాయలు గల పోలీసుబడ్జెటును సభవారు ఆమోదించారు.

చర్చ వివరాలు

లంచగొండితనం, అవినీతి, పక్షపాతం, పోలీసుశాఖను పెనవేసుకున్నందున రాష్ట్రంలో శాంతిభద్రతలు అంతర్భావమై

(మిగతా 4 వ పేజీలో)

కలకత్తాకు నేడే కేంద్రమంత్రుల పయనం

న్యూఢిల్లీ, మార్చి 11— ప్రధాని సూచనపై కేంద్ర హోం మంత్రి శ్రీ నందా ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంలు రేపు మధ్యాహ్నం బయలుదేరి కలకత్తా వెళ్ళనున్నారు.

వారితోపాటు హోం శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్, పశ్చిమబెంగాల్‌కు చెందిన కేంద్ర పార్లమెంటు సభ్యులుకూడా వెడతారు.

నెల్లూరు ప్రింటర్సు అసోసియేషన్‌వారి ముఖ్య ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా పరిషత్తులకు, సమితులకు, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీలకు కావలసిన L. F. ఫారములు, పుస్తకములను సప్లయి చేయుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు మాకు ఆర్డరు యిచ్చియున్నారు.

నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీలకు కావలసిన అన్ని రకాల ఫారములు, పుస్తకములను కూడా యికముందు మేము సప్లయి చేయవలసినదిగాను మావద్దనే కొనుగోలు చేయవలసినదిగాను 2.3.66 తేదీన మన గవర్నమెంటువారి ఆర్డరయినది.

కావున మీకు కావలసిన ఫారములకు పుస్తకములకు ఆర్డరు పంపిన తక్షణమే సప్లయి చేయగలము.

ఆంధ్రప్రదేశ్‌లో B. D. O. ల తరపున నిర్వహింపబడు అన్ని విద్యా సంస్థలకు కావలసిన అన్ని రకముల ఫారములు, పుస్తకములనుకూడా సరసమైన ధరలకు మేము సప్లయిచేయగలము.

శెట్టి రత్నరావు,
నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్.

పదవినను, రాజ్యవదాన్ని పూర్తిగా కాని పట్టుట, మీ సంతృప్తి కొరకు మేరైన జర్మనీయా పొగాకులు నిపుణతతో మిశ్రమంచబడినవి.

చిట్టచివరి వరకూ మంచిది!



గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

GT(P)-652 TEL Greens' Advtg.

1966 మార్చి 12 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ షష్ఠి
షష్ఠి : సా॥ 5.06 అనూరాధ: తె॥ 5.19
వర్జ్యం : ఉ॥ 8.56 నుంచి 10.34 వరకు

● ● ●

1966 మార్చి 13 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ సప్తమి
సప్తమి: సా॥ 5.22 జ్యేష్ఠ : పూర్తి
వర్జ్యం : మ॥ 11.13 నుంచి 12.54 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

బెంగాల్‌లో అల్లర్లు

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త పడకపోలేదు; వందలాదిగా ఆందోళనకారులను అరెస్టు చేసింది; పోలీసు, సైన్యం బందోబస్తును ముఖ్యమైన అన్ని ప్రాంతాలలో కట్టుదిట్టంగా ఏర్పాటు చేసింది. అయినా, గురువారంనాడు వామపక్షాలు జరిపిన "బంద్" కార్యక్రమం అదుపు తప్పిపోయింది. దురాగతాలు విచ్చలవిడిగా జరిగిపోయాయి. వామపక్ష నాయకులు ముందే జాగ్రత్తగా పథకం వేసుకుని ఆందోళన జరపడమే దీనికి కారణం.

బెంగాల్‌లో గురువారంనాడు చెలరేగిన అరాజకం బహుశా వామపక్ష నాయకుల దృష్టిలో తమ హర్తాళ్ విజయానికి నిదర్శనం కావచ్చు. తమ పథకం అనుకున్న ప్రకారం కొనసాగినందుకు వారు సంతోషిస్తూ వుండవచ్చు. కాని, బెంగాల్‌లోనే కాదు, దేశమంతటా సాధారణ పౌరులు ఈ దుశ్చర్యలను గర్హించక, అసహ్యించుకొనక తప్పదు.

ఆహార దుస్థితిని పురస్కరించుకుని కొన్నాళ్ళక్రిందట కేరళలో కూడా వామపక్షాలవారు పెద్దపెట్టున ఆందోళన నడిపారు. కాని, అంత తీవ్రమైన కొరతలేని పశ్చిమ బెంగాల్‌లో కేరళను మించిన ప్రమాణంలో, విస్తృతిలో అల్లర్లు జరగడం గమనించదగింది. యథార్థంగావున్న ఇబ్బందులను మించిన ఎత్తున దౌర్జన్య చర్యలు జరిగిపోయాయి. ప్రజా జీవితాన్ని స్తంభింపజేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలుచేసే ఉద్దేశంతో వామపక్షాలు కూడబలుక్కుని అరాజకంసృష్టించాయి.

కలకత్తాలోను, హుగ్లీ, బర్ద్వాన్ మొదలైన జిల్లాలలోను గురువారం జరిగిన దౌర్జన్య చర్యలు ప్రధానంగా ప్రభుత్వపు ఆస్తులపై రైల్వేల ఆస్తులపై కేంద్రీకృతమైనాయి. రెండు ప్యాసింజర్ రైలుబండ్లు పూర్తిగా దగ్ధమైనాయి. రైళ్ళ రాకపోకలు మొదలైనవి స్తంభించిపోయాయి. ఏ ఆహార పరిస్థితికి అసమ్మతిగా ఆందోళన ప్రారంభమైందో ఆ పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలపైనే దాడి జరిగి, విధ్వంసకాండ సాగిపోవడం చూస్తే ప్రదర్శకుల బాధ్యతారాహిత్యం బోధపడుతుంది.

ఈ పరిస్థితి నెదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించక తప్పలేదు. పోలీసు, సైనిక దళాలు కాల్పులు జరపడం, కొందరు మృతులై, చాలమంది గాయపడడం విచారకర విషయమైనా, తప్పలేదు. ప్రభుత్వపు దమననీతికికి ఇది చిహ్నంగా వామపక్షాలు చిత్రించవచ్చుగాని, శాంతి భద్రతలకు హానికరంగా హర్తాళ్ తలపెట్టిన ఆ పక్షాలే ఈ బాధ్యతను స్వీకరించాలి.

ఒకవంక ఆత్యయిక పరిస్థితిని, రక్షణ నిబంధనలను రద్దుచేయాలని ఒత్తిడిచేస్తూ, ఆ విషయమై కేంద్ర ప్రభుత్వం కూడా కొంత పునరాలోచనకు సిద్ధపడుతున్న సమయంలో, వామపక్షాలు ఇట్టి చర్యలను ప్రోత్సహించడం ఏమి వివేకమో తెలియడంలేదు. రక్షణ నిబంధనలు దేశ సమగ్రతారక్షణకే కాదు, పౌరరక్షణకు కూడా వర్తిస్తాయి. ఇట్టి అరాజక చర్యలు జరిగినకొద్దీ ఆ నిబంధనలను సడలించడం కష్టతరం కాకతప్పదు.

భారీ ప్రాజెక్టులు

దేశంలో బహుళార్థ సాధకమైన భారీ ప్రాజెక్టులను, ఎక్కువ కాలం, వ్యయం అవసరమైన వాటిని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం మంచిదని ఇదివరలో జాతీయాభివృద్ధి మండలికి చెందిన ఉపసంఘం సూచించింది.

సూత్రరీత్యా సమర్థించదగిన ఈ సూచన ప్రకారమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా నాగార్జునసాగర్ నిర్మాణ బాధ్యతను వహించవలసిందిగా కేంద్రాన్ని కోరింది. నాగార్జునసాగర్‌కు కావలసిన ధనవ్యయాన్ని, కాలాన్ని అటుంచి, ప్రయోజనాల దృష్టితో చూసినా, అది కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే వహించవలసిన బాధ్యత కాదు. దానినుంచి మొత్తం దక్షిణ భారతానికి, దేశానికి ప్రయోజనాలు సిద్ధించనున్నాయి. దక్షిణాదికి మామూలుగా ఏడేనిమిది లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయగలిగిన స్థితిలోవున్న ఆంధ్రప్రదేశ్ మరొక అయిదు లక్షల టన్నుల వరకు ఎగుమతి చేయగలిగిన స్థితిలో వుంటుంది. అందుచేత దాన్ని కేంద్రం స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కాని, కేంద్రం ఇందుకు సుముఖత చూపలేదు.

ఇప్పుడు ఇదేవిధంగా శ్రీశైలం, కొత్తగూడెం విద్యుచ్ఛక్తి పథకాలకుకూడా కేంద్రం బాధ్యత వహించడం సముచితమని తాము సూచించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న అసెంబ్లీలో తెలియజేశారు. ఈ రెండుకూడా భారీ పథకాలే. ఎక్కువ కాలం పట్టేవే; ఎక్కువ పెట్టుబడి అవసరమైనవే. విస్తృతి ప్రయోజనకరమైనవే. కేవలం రాష్ట్ర ప్రభుత్వమే పరిమితమైన తన వనరులతో వీటిని నిర్మించబూనుకుంటే ఏళ్ళ తరబడి అవి అలా సాగుతూ వుండిపోవలసిందే.

కొత్తగూడెం థర్మల్ పథకం మూడవ దశలో వెయ్యి మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి వీలున్నది. దీనికి చతుర్థ ప్రణాళికలో 47 కోట్ల రూపాయల కేటాయింపు జరిగింది. దీన్ని కేంద్రం కనుక చేపట్టి నిర్మిస్తే దానినుంచి లభించే విద్యుచ్ఛక్తిని ఈ రాష్ట్రమే కాక ఇతర రాష్ట్రాలు కూడా ఉపయోగించుకునే సదుపాయం కలుగుతుంది. అదేవిధంగా శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి విషయంలో కూడా జరగడానికి వీలున్నది. రాష్ట్రాల మధ్య ఇలా ఇచ్చి పుచ్చుకునే అవకాశాలను కేంద్రం ఎందుకు కల్పించరాదు?

దేశంలో కొన్ని భారీ ప్రాజెక్టులను ఈ విధంగా జాతీయ ప్రయోజనం కలిగినవిగా పరిగణించి కేంద్రం సహాయం చేసిన సందర్భాలు లేకపోలేదు. నాగార్జునసాగర్, శ్రీశైలం, కొత్తగూడెంవంటి పథకాలనుకూడా ఇదే ప్రాతిపదికపై ఎందుకు పరిగణించరాదు?

ఒకపూట భోజనం

సాధారణ పౌరులకంటె మంత్రులకు బాధ్యత లెక్కువ. ప్రజలకంటె వారు రెండడుగులు ముందుండి ఆదర్శప్రాయులు కావాలి.

ఆడంబర జీవితంలో మంత్రు లెప్పుడూ ప్రజలకంటె ముందుంటున్నారని కిట్టనివారు ఆరోపిస్తూనే వున్నారనుకోండి. అది వేరే విషయం.

స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి సూచన ప్రకారం ప్రతి పౌరుడు వారాని కొక పూట ఉపవాసం వుండి ఆహార ధాన్యాలను ఆదా చేయవలసివస్తే, మంత్రులైనవారు వారానికి రెండు పూటలు ఉపవాసం వుండాలి. దీన్ని ప్రజలుగాని, ఇతర మంత్రులుగాని ఎంతవరకు పాటిస్తున్నారో మనకు తెలియదుగాని, ఆహార మంత్రి కనుక శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఈ ఆదర్శానికి చాలా ముందుంటున్నారు. ప్రతి దినం ఒక పూటే తాము భోజనం చేస్తున్నట్టు వారే స్వయంగా శాసనసభలో చెప్పుకున్నారు.

ఉపవాసాలు మన దేశానికి కొత్తకాదు. పూర్వం రుక్మాంగదుడనే రాజు తన రాజ్యంలో ప్రజలు ఏకాదశీ వ్రతానుసారం ఉపవాసం చేయాలని శాసించాడట. దాన్ని చాలా కఠినంగా అమలు జరిపేవాడట. మన మత సంప్రదాయాలన్నిటికి పారమార్థికంతోపాటు లౌకిక ప్రయోజనాలను కూడా కొందరు యుక్తిగా ప్రతిపాదిస్తూ వుంటారు. కనుక, రుక్మాంగదుడుకూడా తన రాజ్యంలో ఆహారం కొరతవల్లనే ఈ వ్రతాన్ని శాసనం చేశాడేమో.

ఉపవాస నియమాలు మొదట ఎలా ప్రారంభమైనా, ఆ తరువాత సహజంగానే వాటిలో కొన్ని సౌకర్యాలు ఏర్పడ్డాయి. శరీరాన్ని నీరసపెట్టడం ఇష్టంలేక, ఉపవాసం అంటే పరిపూర్ణం మానివేయడంగానే భావించి, దానిబదులు ఇతర ఆహారపదార్థాలను సుష్ఠుగా ఆరగించడంగా ఈ నియమం మారిపోయింది. అయితే, దీనివల్లకూడా ఈ రోజులలో కొరతగావున్న బియ్యం ఆదా అవుతుంది కనుక మంచిదే. మన ఆహార మంత్రి ఏకభుక్త నియమం ఈ విధమైనదని మా తాత్పర్యం కాదు; వారి నియమం కొనియాడదగినదని మాత్రమే.

మూడు ప్రణాళికలలో ఆంధ్రప్రదేశ్

ఈ నెలాఖరకు మూడవ ప్రణాళిక పూర్తికానున్నది. భారత దేశంలో ప్రముఖ రాష్ట్రాలలో ఒకటైన ఆంధ్రప్రదేశ్ ఈ పదిహేను సంవత్సరాలలో ఏపాటి అభివృద్ధిని సాధించింది?

రాష్ట్ర ప్రణాళికా శాఖవారు ఇందుకు సమాధానంగా ఒక సమగ్ర చిత్రాన్ని రూపొందించారు. ఒక్క వ్యవసాయ రంగంలో తప్పితే, విద్య, ఆరోగ్యం, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు మొదలైన అన్ని రంగాలలోను మిగిలిన రాష్ట్రాలన్నింటికంటె ఆంధ్రప్రదేశ్ వెనుకబడివున్నది. ఇందుకు చాలా కారణాలున్నాయి— వాటిలో గతంలో మనం చేసిన ఆలస్యం ఒకటి. దేశంలోని వివిధ రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందాలని, పరిశ్రమలను ఏదో కొన్ని రాష్ట్రాలలోనే కేంద్రీకరించక, వివిధ రాష్ట్రాలలోను వాటిని ఏర్పాటు చేయాలని తృతీయ ప్రణాళిక రూపొందించేటప్పుడు భావించబడింది. కాని, ఆచరణలో మాత్రం ఇది జరుగలేదు. ఇందుకు ఇండియా ప్రభుత్వమే కారణమని రాష్ట్ర ప్రభుత్వం విమర్శిస్తున్నది.

ఒక ప్రత్యేక విలేకరి

ఈ మూడు ప్రణాళికలలోను రాష్ట్రాదాయం 799 కోట్ల నుంచి 1248 కోట్లకు పెరిగి, 58 శాతం అధికం కావలసి వుంది. వ్యక్తి తలసరి ఆదాయం రు. 256 నుంచి 319 కి పెరిగి, 25 శాతం అధికం కావలసివుంది. కాని ఇదే సమయంలో మన జాతీయ ఆదాయం 70 శాతం పెరగవలసివుంది, అఖిలభారత స్థాయిలో వ్యక్తి తలసరి ఆదాయం రు. 284 నుంచి 352 కు పెరగవలసివుంది. ఆ విధంగా తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్‌కు, యావద్భారత దేశానికి మధ్యగల అంతరం మరింత అధికమైనది. 1950-51 లో అంటే మొదటి ప్రణాళిక ప్రారంభంలో ఈ తేడా 28 రూపాయలుంటే, తృతీయ ప్రణాళికాంతానికి రూ. 33 కాగలదు. తృతీయ ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం రూ. 319 కాగా, రెండవ ప్రణాళికాంతానికే ఇది ఇండియాలో రూ. 330 అయింది. కాగా, అఖిలభారత స్థాయిని అందుకొనడానికి మారుగా ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ స్థాయి తగ్గిపోతున్నది. రెండవ ప్రణాళికాంతానికి - ఒక్క ఒరిస్సా, కేరళలను మినహాయిస్తే - భారతదేశంలోని అన్నిరాష్ట్రాల తలసరి ఆదాయంకంటె ఆంధ్రప్రదేశ్‌లోని ఆదాయం చాలా తక్కువ.

పరిశ్రమలు

ఇక, పారిశ్రామికంగా చూస్తే రాష్ట్రం చాలా వెనుకబడి వున్నది. ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు, జాయింట్ స్టాక్ కంపెనీలవంటి, పారిశ్రామిక రంగంనుంచి రాష్ట్రాదాయానికి సమకూరే మొత్తం-మొదలైన విషయాలలో రాష్ట్రం చాలా వెనుకబడివుంది. 1962 లో మొత్తం భారత దేశంలో ఫ్యాక్టరీ కార్మికుల సంఖ్య 24.12 లక్షలు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 2.34 లక్షలు మాత్రమే. అంటే మొత్తం భారతీయ కార్మికులలో 5.7 శాతమన్నమాట. భారతదేశంలో ప్రతి వెయ్యిమంది జనాభాలో 9.4 మంది కార్మికులైతే, ఆంధ్రప్రదేశ్‌లో 6.5 మంది మాత్రమే. ఈ విషయంలో మన రాష్ట్రం మొత్తం భారతదేశంలో తొమ్మిదవ స్థానంలో వున్నది.

1961 లో పారిశ్రామికోత్పత్తులవల్ల ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయానికి కలిసిన మొత్తం ఆరు రూపాయలు కాగా, ఇది మహారాష్ట్రలో 88 రూపాయలు, పశ్చిమ బెంగాల్‌లో 55 రూపాయలు, గుజరాత్‌లో 47 రూపాయలు, మద్రాసులో 20 రూపాయలు, అఖిల భారతంలో 21 రూపాయలు.

పోతే, మొత్తం భారతదేశంలోని పారిశ్రామికాదాయంలో ఆంధ్రప్రదేశ్ వంతు 3.6 శాతం కావడమే ఈ రంగంలో దాని వెనుకబడినతనానికి నిదర్శనం.

1962-63 లో మొత్తం ఇండియాలోని జాయింట్ స్టాక్ కంపెనీలలో చెల్లించబడిన మూలధనం 2185 కోట్లుకాగా, ఆంధ్రప్రదేశ్‌లో 29 కోట్లు మాత్రమే. కాగా, మొత్తం దేశంలోని చెల్లించబడిన మూలధనంలో మనది ఒకటిన్నర శాతం కూడా లేదన్నమాట. ఇటీవలి సంవత్సరాలలో రాష్ట్రంలోని జాయింట్ స్టాక్ కంపెనీలలో చెల్లించబడిన మూలధనంలో చెప్పుకోదగిన పెరుగుదల కనిపించదు. 1956-57, 1962-63 సంవత్సరాల మధ్య మన దేశంలోని చెల్లింపబడిన మూలధనం 1108 కోట్లు పెరగగా, ఆంధ్రలో పెరిగింది, అరు కోట్లు మాత్రమే.

విద్యుచ్ఛక్తి

ఇక విద్యుచ్ఛక్తి విషయంలో అఖిల భారత స్థాయితో పోల్చితే, ఆంధ్రప్రదేశ్ చాలా వెనుకబడి వుంది. 1962-63 లో రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం 21 కిలోవాట్ అవర్. కాగా, ఇది మద్రాసులో 81, మైసూర్‌లో 42, కేరళలో 42, అఖిలభారతంలో 40. అంటే అఖిల భారతస్థాయిలో ఆంధ్రప్రదేశ్ సగం కూడా లేదన్నమాట.

ఇక రోడ్ల విషయం. ఈ విషయంలో మాత్రం ఆంధ్రప్రదేశ్ అఖిలభారత స్థాయిని అధిగమించింది. నూరు మైళ్ళ వైశాల్యానికి అఖిలభారతంలో 11 మైళ్ళ రోడ్లు వుండగా, ఆంధ్రలో 15 మైళ్ళ రోడ్లువున్నాయి. అయితే, ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే, మన రాష్ట్రం వెనుకబడింది. కేరళలో ఇది 35 మైళ్ళు, మద్రాసులో 33 మైళ్ళు వున్నది.

విద్యారంగంలో 1961 లో మన అక్షరాస్యుల సంఖ్య 22 శాతం. అంటే భారతదేశంలో తొమ్మిదవ స్థానమన్నమాట.

వ్యవసాయ రంగంలో రాష్ట్రం ఎంతో ముందున్నా, ప్రజల ఆర్థిక స్థితిగతులు మాత్రం సంతృప్తికరంగా లేవు. రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి సాలీనా 2.15 శాతం చొప్పున పెరుగుతున్నది. ఈ పెరుగుదల అఖిలభారత రంగంలో 1.45 శాతం మాత్రమే.

వ్యవసాయోత్పత్తులు

1952-53, 1962-63 లో యావద్భారత దేశంలో వ్యవసాయోత్పత్తులు సాలీనా 2.66 శాతం చొప్పున పెరగగా, ఆంధ్రప్రదేశ్‌లో 3.32 శాతంచొప్పున అధికమైనది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో యావద్భారతంలో ఆంధ్రప్రదేశ్ అయిదవది. అయితే, ఎకరానికి సగటు ఉత్పత్తి చూస్తే 1961 లో ఆంధ్రది ఎనిమిదవ స్థానం. పోతే, తెలంగాణా, రాయలసీమలలో ఇది మరింత తక్కువ. ఇక్కడ ఎకరానికి సగటు ఆదాయం రూ. 150 అయితే, అఖిలభారత స్థాయిలో ఇది రూ. 187. ఇందుకు కారణం ఇక్కడ పండించే పంటలలో హెచ్చుభాగం జొన్నలు, సజ్జలు వంటి వాణిజ్యేతర పంటలు కావడమే. కేరళ వంటి రాష్ట్రాలలో కాఫీ, టీ మొదలైన వాణిజ్య పంటలు పండిస్తారు.

అయితే, జాతీయ దృక్పథంలో, ఆహార సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆంధ్ర రైతులు ఈ పంటలను పండిస్తున్నారని ఆంధ్ర ప్రభుత్వం సంతృప్తిపడుతున్నది.

పదిహేను సంవత్సరాలలో సాధించిన ఈ అభివృద్ధి సంతృప్తికరమేనని ప్రభుత్వం భావిస్తున్నది. రాష్ట్రప్రణాళిక పెట్టబడి 1951-52 లో 15.27 కోట్లనుంచి 1960-61 లో 50.56 కోట్లకు, 1965-66 లో నూరుకోట్లకు పెరిగింది. కాగా, పదిహేను సంవత్సరాలలో ప్రణాళిక పెట్టుబడి వీరు రెట్లు పెరిగిందని వీరు చెబుతున్నారు.

ఇక నీటిపారుదల విషయం. మొదటి ప్రణాళిక ప్రారంభంలో రాష్ట్రంలోని సేద్యపు భూమి 63.11 లక్షల ఎకరాలుంటే తృతీయప్రణాళికాంతానికి 101.50 లక్షలు కాగలదు. 1950-51 లో మన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 43 మెగావాట్లు వుంటే, 1965-66 లో అది 411 మెగావాట్లకు పెరుగుతుంది. 1950-63 మధ్య వినియోగదార్లకు విక్రయించిన విద్యుచ్ఛక్తి 23 రెట్లు పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఆర్థిక వనరులన్నింటిని సమీకరించింది. 1962-63 లో రాష్ట్రానికి తలసరి పన్నుల ద్వారా ఆదాయం 19.1 రూపాయలు కాగా, యావద్భారతంలో 18.4 మాత్రమే. చాలా రాష్ట్రాలకంటె ఇది అధికమైనా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, గుజరాత్, మద్రాసులకంటె ఇది తక్కువే. అమ్మకంపన్ను, మోటారుబండ్ల చట్టం ద్వారా వచ్చే తలసరి ఆదాయం తక్కువ కావడమే ఇందుకు కారణమని చెప్పబడుతున్నది. మోటారుబండ్ల పన్ను మహారాష్ట్ర, గుజరాత్‌లలో కంటె ఆంధ్రలో అధికమే. పోతే, భూమిశిస్తుద్వారా తలసరిని ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం విషయంలో ఆంధ్రప్రదేశ్‌ది దేశంలో రెండవ స్థానం, రాజస్థాన్‌ది మొదటిస్థానం.

ఢిల్లీలో 'హోలీ' వేడుకలు

ఢిల్లీలో కోలాహలంగా జరిగే పండుగలలో హోలీ ఒకటి. ఈ పండుగంటే పిల్లలకు-ముఖ్యంగా అల్లరిపిల్లలకు- మహాసరదా. రంగులుపూయడం, పిచికారీలతోరంగునీళ్ళు చల్లడం, నవ్వడం, తరమడం. విజృంభించడగే. పెద్దవారుకూడా ఈపండగ "స్పిరిట్"లోకి నూటికినూరుపాళ్ళు దిగిపోతారు. హోలీరోజు ఉదయానే పనిగట్టుకుని ఆడామగా, పిల్లాజెల్లా తెలిసిన వాళ్ళింటికి వెళ్ళి రంగునీళ్ళుచల్లి, రంగుపొడి అద్దివస్తుంటారు.

కాని, ఈసారి హోలీలో రెండు, మూడు ప్రత్యేకతలు కనిపించాయి. ఒకటి-మొదటిసారిగా ప్లాస్టిక్‌తో తయారయిన పిచికారీలతో పిల్లలు రంగుల అల్లరికి పూనుకోవడం. ఇది కరకు దారిని పెడుతున్నవారిపై బాటుబుగా పొంచివుంది రంగునీళ్ళుచల్లి, వాడు వెళ్లిమెహంపేయగా వాడిమూలి దవ్వట్లు కొట్టి నవ్వేవి విడివిడి పారిపోవడంజరిగేది. ఈసారి పిల్లలు వేగంగా పెడుతున్న బస్సులోకి రంగునీళ్ళున్న బెలూన్లను విసురుతున్నారు. ఆ నీళ్ళు బెలూన్ బస్సులోపలికి వచ్చి "లాప్" మని పేలడం- ఎవరో ఒకరు తడిసిముద్దయితే అందరూ నవ్వడం, ఒకఅరనిమిషంతర్వాత ఆ తడిసిన వ్యక్తికూడా నవ్వుతున్నట్టు మొహంపెట్టి- "పిల్లలింతే సండీ"- అనడం జరిగిందీసారి.

ఒక్కసారి సరదా శృతిమించి విరసమవుతూ వుంటుంది. అందునా ఇష్ట లేని వ్యక్తులపైకి రంగునీళ్ళు చల్లరాదని పోలీసు కమిషనర్ ప్రతి హోలీముందు ఆదేశిస్తూ వుంటారు. ఈసారి అలా ఆదేశించడంతో పూర్తికొరక, పేటలోనూ పోలీసులు తిరుగుతూ కనిపించారు. మొత్తంమీద వికారమైన చేష్టలు, సంఘటనలు లేక ప్రశాంతంగా సాగిపోయింది- హోలీ పండుగ.

హోలీ సందర్భంలో ఢిల్లీలో ఒక గొప్ప

యమునాతీరే

—శ్రీ ఎ. రామసంజీవి

మహాసభ జరుగుతుంది. అదే అఖిలభారతీయ మూర్ఖ సమ్మేళనం. ఇందులో పెద్ద లందరు పాల్గొంటారు. సరదాలు, పరాచికాలు, ఎగతాళి విడుదులతో ఈ మూర్ఖ సమ్మేళనం-భారతీయ సంప్రదాయానికి చెందిన "ఏప్రిల్ ఫూల్స్ దినం"లా వుంటుంది. ఈసారి శ్రీమతి తారకేశ్వరినిన్హా ఈ సభకు వస్తే అమెకు మీసాలు బహూకరించారు.

ప్రధానమంత్రి ఇందిరా హోలీ వేడుకలు ఢిల్లీలో ఒక పెద్ద ఆకర్షణ. నెహ్రూ వున్నప్పుడు అంటే ఆ ఈ అనవాయితీ శాంతితో పాటు సాగింది. కాని, ఈ సారి శాంతి నిర్యాణంవల్ల తమ ఇంట్లో హోలీ వేడుకలుండవని ప్రధాని శ్రీమతి ఇందిర ప్రకటించారు.

విమాన ప్రమాద పరంపర

ఒకప్రక్క మానవుడు ఏనాడు చంద్రగ్రహంపై అడుగు పెడతాడా అని ఆంధనాలు వేస్తున్నారు; మరొక ప్రక్క విమానాలు మిడతంపేలె రాలిపోతున్నాయి.

1966వ సంవత్సరం వీక్షణాన అరంభమయిందో కాని విమానాలకేమీ బాగాలేదు. ఈ రెండు నెలల వ్యవధిలో మనదేశం నుమారు అయిదుకోట్ల రూపాయల విలువ చేసే మూడు విమానాలను - అయిదు కోట్ల రూపాయలకన్న వెయ్యిరెట్లు విలువ చేసే డాక్టర్ భాభాను కోల్పోయింది. జనవరి 24వ తేదీన మోంట్‌బ్లాంక్‌వద్ద మన ఎయిరిండియా బోయింగ్ విమానం 117 మందితో కూలిపోయింది. ఫిబ్రవరి 7వ తేదీనజమ్మూనుంచి బయలుదేరిన ఒక "పోకర్ ఫ్రెండ్‌షిప్" రకం విమానం హానెహైంగ్ అన్నచోట పడిపోయింది. దాని తర్వాత ఒక కారవెల్ విమానం ఢిల్లీ పాలం విమానాశ్రయంలో దిగబోతూ ప్రేలింది.

ఈ విమాన ప్రమాదాలు మన దేశంలోనే కాదు—ప్రపంచమంతటా జరుగుతున్నాయి ఫిబ్రవరి నాలుగవతేదీన జపాన్ నిప్పన్ ఏర్ వేస్‌వారి విమానం టోక్యోవద్దం కూలింది. ఫిబ్రవరి 17వతేదీన మాస్కో విమానాశ్రయం వదలిన కొద్దిసేపటికి ఒక సోవియెట్ టియు-114 విమానానికి ప్రమాదం సంభవించింది అటు జర్మనీలో లూఫ్‌థాన్‌సా వారి విమానం ఒకటి జనవరి 28న, కొలంబియన్ దిసి. 14 విమానం జనవరి 15న కూలిపోయాయి వీటన్నిటి తర్వాత మొన్న మార్చి అరవ తేదీన బి.ఓ.ఎ.సి.వారి జెట్ విమానం జపాన్‌లోని "మౌంట్ ఫ్యూజియామా" పర్వతంమీద కూలింది. సరిగా అంతకు 48 గంటలముందు పెనెడియన్ పసిఫిక్ ఏర్ లైన్స్‌వారి దిసి-8 విమానం టోక్యో విమానాశ్రయంలో పడిపోయింది.

జనవరి ఒకటవ తేదీనుంచి మార్చి అరవ తేదీలోగా మొత్తం 15 పెద్దవిమాన ప్రమాదాలు సంభవించాయి; వీటిలో 746 మంది మరణించారు.

* * *

"జ్యోతిష్కులు కావలెను!"

ప్రతి వేసవిలోను ఢిల్లీలో వుండే దక్షిణాది జనం (ఇందులో నూటికి తొంభైమంది తమిళులే) తమకు "ఉగాదిగుళ్ళు" బయలుదేరుతుంటారు. ఈ యాత్ర ఆరంభమయితే చాలు. దక్షిణాదికి రోజూ వెళ్ళే రెండు రైలుబండ్లకు టిక్కెట్లు దొరకవు. అర్ధరాత్రి నుంచి బుకింగ్ ఆఫీసువద్ద నిలబడి టిక్కెట్లు రిజర్వ్ చేయించుకోవాలి. అందుకని రైల్వేవారు వేసవిలో కొన్ని స్పెషల్ రైలుబళ్ళు ఇక్కడినుంచి మద్రాసుకు నడుపుతారు.

కాని, గత కొన్నేళ్ళ అనుభవం మీద రైల్వేవారు కనుక్కొన్న దేమిటంటే-కొన్ని కొన్ని రోజులలో ఈ ప్రత్యేక రైలు బండ్లు అంత నిండి పోవడంలేదు అని. తీరాచూస్తే కారణం తెలిసింది: ఆ రైలు బండ్లు బయలుదేరిన రోజుల తిథి నక్షత్రాలు మంచివి కావని తేలింది.

అందుకని రైల్వేవారు ఈ సారి పంచాంగాన్ని, పురోహితులను సంప్రతించి-"మంచి" తిథులున్న దినాలలోనే ప్రత్యేక రైళ్ళు బయలు దేరుతాయని ప్రకటించారు. కనుక అ ప్రత్యేక రైలుబళ్ళుకూడా జనంతో కిక్కిరిసి వుంటాయని-పాటిల్ గారి శాఖకు మరికొంత మిగులు ఏర్పడుతుందని ఆశిద్దాము.

ఎయిర్ ఫోర్స్ త్వరలోనే-"కావలెను - పురోహితుడు; రైళ్లు బయలు దేరే లగ్నాలు నిర్ణయించుటకు రెండున్నర సంవత్సరాలు "వారఫలాలు" ప్రానిన అనుభవం వుండాలి: జీతం..."అంటూ రైల్వే సర్వీసుకమిషన్ వారి ప్రకటన ఒకటి వెలువడుతుందని ఆశించ వచ్చునా?

దినవాక్యం

కూచినపూడి ఫిర్కాలో మంచినీటి ఎద్దడి

గత నవంబర్ నెలాఖరులో ఇసుకపల్లి ఛానల్‌ను కట్టివేశారు. కూచినపూడి ఫిర్కాలో చాలా గ్రామాల పశువులకు, మనుష్యులకు త్రాగడానికి మంచినీరు ఒక్క చెరువులద్వారా తప్ప ఇతర సదుపాయాలు లేవు.

సుమారు 15 రోజులనుంచి మంత్రిపాలెం, నాగళ్ళవారిపాలెం, నాదెళ్ళవారిపాలెం, గురునాథపాలెం, అరసవేట, దోనేపూడి, యర్లంకగొంది, శ్రీరామచంద్రపురం, అంజనాపురం, అప్పాపురం, శ్రీరామపురం మొదలయిన గ్రామాలలో చెరువులు సయితం ఎండిపోయినందున చాలా ఇబ్బందులు పడుతున్నారు, అక్కడికి మూడు, నాలుగు మైళ్ళ దూరంవెళ్ళి తెచ్చుకొన్నా చాలడంలేదు. ఆ నీరు తెచ్చుకోవడానికి రోజంతా దానికే వినియోగపరచుకొనవలసివస్తున్నది.

ఇటువంటి సంఘటన 1958 లో సంభవించినప్పుడు జిల్లా కలెక్టర్ స్వయంగావచ్చి ఇబ్బందులను తెలుసుకొని నాలుగు మైళ్ళ దూరంనుంచి బండి ద్వారా నీరు తోలించి కొంతవరకు సదుపాయం చేయించారు. అయినా నీరు అందక కొన్ని గ్రామాలనుంచి ఒక నెల రోజులపాటు ఇతర గ్రామాలకు వెళ్ళవలసివచ్చినది.

మంచినీరు లేనందున కొన్ని గ్రామాలలో కలరా కూడా వ్యాపిస్తున్నది.

ఈ విషయం ప్రభుత్వంవారు వెంటనే పరిశీలించి, కూచినపూడి ఫిర్కాలో ఈ గ్రామాలకు ఇసుకపల్లి ఛానల్ ద్వారా చెరువులకు నీరు వచ్చేటు చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

వెనిగళ్ళ వెంకటసుబ్బయ్య,
కార్యదర్శి,
తాలూకా స్వతంత్ర పార్టీ,
రేపల్లె, గుంటూరు జిల్లా.

* * *

కోటప్ప కొండవద్ద సత్రం నిర్మాణానికి విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ ముఖ్య యాత్రా కేంద్రాలలో కోటప్పకొండ ఒకటి. ముఖ్యంగా మహాశివరాత్రి ఉత్సవాల వైభవం ఎడగని వారులేరు. నిత్యం చాలామంది యాత్రికులు దైవదర్శనంకోసం ఇక్కడకు వస్తుంటారు. యాత్రికులందరు కొండ ఎక్కి స్వామిని దర్శించవలసి వున్నది.

కొండ కింద యాత్రికులకు వారి వాహనాలు, సామాను భద్రపరచుకొనడానికి వసతులేవు కనుక, ఇక్కడ తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వ సంఘంవారు, తిరుపతి వెంకటేశ్వర స్వామివారి ధనంతో సత్రం నిర్మించి శ్రీశైలంలోవలె ఇక్కడ కూడా యాత్రికులకు తగు వసతులు కల్పించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

నిమ్మగడ్డ వెంకటసుబ్రహ్మణ్యం,
కార్యదర్శి,
నర్సాపుపేటతాలూకా భారత్ సేవక్ సమాజ్.

* * *

మిల్లర్లకు పరపతి సౌకర్యం కల్పనకు అభ్యర్థన

ఆంధ్రలో మిల్లర్ల ద్వారా ధాన్య సేకరణ చాలా తృప్తికరంగా జరిగినట్టు పార్లమెంట్‌లో శ్రీ సి. కె. కుమారన్ ప్రశ్నకు ఆహార శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించడం ఆంధ్ర మిల్లర్లను సంతృప్తి పరచినది.

మిగులు ధాన్యం పూర్తిగా రైతులు విడుదల చేయడానికి, విడుదల చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో మిల్లర్లు డబ్బు అందించవలసి వున్నది. ఇందుకు భిన్నంగా మిల్లర్‌కు బ

ముఖ్యప్రకటన

నా కాలూకు ఈ దిగువ రిజిష్టర్డు డాక్యుమెంటుదు 29-7-62 తేదీన చదాడు అయినది అని తేలియలేదు. ఈ రోజువద్దు నా చేతికి చిక్కినందున ప్రకటన చేయడమైనది. స్వలాభం: ధనాపేక్షకొరకు నుడుగువరచుటవలన దీనిని తిరస్కరించడమైనది.

డాక్యుమెంటు వివరములు

తేదీ	వ్రాసిఇచ్చినవారు	వ్రాయించుకున్నవారు	తనఖములు	కిస్తీలు
28-10-41	శ్రీ ఉప్పులూరి ఆది నారాయణమూర్తిగారు గారి భార్య కామేశ్వరమ్మ కైకలూరు	శ్రీధర వెంకట్రామయ్య	నిరోధన నిధిలో క్రయం నిబంధనను రిజిష్టరుతో	100/-
4-2-1950	మస్తాన్ సాహెబ్ వగైరా కైకలూరు	డిటో	క్రయం	8000/-
17-9-1958	అమీర్‌జాన్ సాహెబ్ వగైరా కైకలూరు	డిటో	డిటో	2000/-
10-9-1961	డిటో	డిటో	డిటో	8000/-
2-2-1955	శ్రీధర వెంకట్రామయ్య గారి భార్య కామేశ్వరమ్మ కైకలూరు	శ్రీ తోన్యల గురు మూర్తిగారి కుమార్తె సీతారాము సోమ యాజులు	రిలీజు తాకట్టు దస్తావేజు. రిలీజు తేదీ 14-1-1959	4000/-
13-6-1955	డిటో కైకలూరు	కంతేటి వెంకటరత్నం భార్య సత్యవతమ్మ	రిలీజు తాకట్టు దస్తావేజు రిలీజు తేదీ 19-5-1956	3500/-

మరియు, పచిలీపట్నం దివిజను లైవ్ ఇన్సూరెన్సు వట్టా నెం.12826595 స. బంధించిన వయస్సు భాగపరచిన కంపెనీ ఉత్తర్వులకోసు పత్రం రు. 3'25/లకు రిలీజు తేదీ 19-1-1961 గలది, మరియు ఇతర పత్రములు.

పదరు డాక్యుమెంటులు ఎవరి దగ్గరనైనను భద్రపరచిన ఈ దిగువ చిరునామాకు పోస్టు ద్వారా గాని, స్వయంగా గాని, ఈ ప్రకటన తేదీ లగాయితు ఒక నెలరోజులలో అందజేసినవారికి రు. 100/- బహూకరించబడును.

నా కుంటుకున్న చర స్థిరాస్తులలోగల సర్వహక్కులు టైటిల్స్‌తోసహా, నాముఖ్యవారసులయిన నా భర్తగారైన శ్రీధర వెంకట్రామయ్యగారికి 27-2-1963 తేదీన రిజిష్టరు డాక్యుమెంటు ద్వారా సక్రమింపజేసినాను ఆ తేదీ నుండి నా భర్తగారైన శ్రీధర వెంకట్రామయ్యగారు సంపూర్ణ హక్కులతో దుత్తరవరచుకుని అనుభవించుచున్నారని కూడా పబ్లిక్కుకు తెలియజేయడమైనది.

గడువుకాలం దాటిన తరువాతను, ఆ డాక్యుమెంటులు ఆధారముగా చేసికొని చర్య తీసికొన్నవారిని చోరీలుగా భావించబడును. వ్యవహారములు చెల్లనేరవు. నా వల్లను గాని, నా భర్తగారైన శ్రీధర వెంకట్రామయ్యగారి వల్లనుగాని, సివిల్, క్రిమినల్ చర్యలకు గురికాగలరని కూడా తెలియజేయడమైనది.

(సం) శ్రీధర కామేశ్వరమ్మ ప్రాలు,
కైకలూరు (పోస్టు), కృష్ణాజిలా,
ఆంధ్రప్రదేశ్, 9-3-1966.

తంతి తపాలశాఖ: ఆంధ్ర సర్కిల్

ఆర్. ఎం. ఎస్ పోస్టలకు, డిపార్టుమెంటులో టెలీకమ్యూనికేషన్ వింగ్, పోస్టు ఆఫీసులో టైడు స్కేల్ క్లర్క్స్ పోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములు తాత్కాలికమైనవా నిరవధికంగా కొనసాగవచ్చును. కింద గుర్తింపబడిన విధంగా సార్టర్లు, క్లర్కుల కాలికు మహిళలుకూడా అర్హులు.

వేతనం: రు. 110-4-150-5-175-ఇబి-6-205-ఇబి-7-240 మరియు సాధారణ అలవెన్సులు. విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమమగు పరీక్షలో ఉత్తీర్ణులయుండి, పై పరీక్షలో నిర్ణయించుకొనిన సబ్జెక్టులో నిమిత్తం లేకుండా ఏ రాష్ట్రంలోవున్న శాస్త్రవిద్యాలయంచేగాని లేక బోర్డుచేగాని కళాశాల కోర్సులకు లేక రాష్ట్ర ప్రభుత్వంలో క్లెరికల్ సర్వీసులకు వీలుగా అర్హత కలిగియుండవలెను. రవ ఫారంలోగాని, లేక హైయ్యర్ సెకండరీ మెట్రిక్యులేషన్ స్కూల్‌లో 11 వ క్లాస్‌లో ఉత్తీర్ణత అంగీకరించబడదు. నిర్ణయించబడిన పరీక్షలో ఇంగ్లీషు సబ్జెక్టుగా లేకపోయినా ఏ అభ్యర్థి అయినా ఉత్తీర్ణులైనచో ఎన్నిక చేసుకొనుటకు అర్హులు. కాని, గ్రేడ్‌లో భృతినియుటకు ముందు డిపార్టుమెంటల్ రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం ఇంగ్లీషులో జరుగు పరీక్షలకు హాజరయి, ఉత్తీర్ణులై యుండవలెను. వయస్సు: 1-7-1966 నాటికి 18 సంవత్సరాలకు లోపు గాని, 23 సంవత్సరాలకు పైబడిగాని యుండరాదు. షెడ్యూల్డు కుల, లేక షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి అయిదు సంవత్సరముల వరకు సడలింపబడును. ఇతర తరగతులగు తొలిగించబడిన స్వర్ణకారులకు దురియు బర్మా కాందిశీకులకు మొదలగువారికికూడా కొంత వయోపరిమితి సడలింపబడును. (ఇతర వివరములు అభ్యర్థులకు దరఖాస్తుఫారంలో ఇచ్చే ఆదేశాలలో లభిస్తాయి.)

అభ్యర్థులకు ఆదేశ పత్రాలతోబాటు దరఖాస్తు ఫారాలు 13-4-66 వరకు హైదరాబాదు జి. పి. ఓ. నుంచి ఆంధ్రసర్కిల్‌లో అన్ని హెడ్ పోస్టాఫీసులనుండి, డిపార్టుమెంటల్ సబ్ పోస్టాఫీసులనుండి ఉచితంగా లభిస్తాయి. ఆంధ్ర రాష్ట్రంలోకాకుండా ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న అభ్యర్థులు దరఖాస్తుఫారంలను పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రసర్కిల్, హైదరాబాద్-1 కార్యాలయంనుండి పోస్టుద్వారా తెప్పించుకొనవలెను.

దరఖాస్తులు, అవసరమగు ఇతర డాక్యుమెంట్లతో, పోస్టుమాస్టర్-జనరల్, ఆంధ్ర సర్కిల్ హైదరాబాద్-1 కు స్వయంగా గాని, లేదా సమీపమునగల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ద్వారాగాని, 15-4-1966 వ తేదీలోగా ఆయనకు జేరేటట్లుగా పంపవలెను. 15-4-66 వ తేదీ తరువాత పంపిన దరఖాస్తులు త్రోసివుచ్చబడును. ప్రతి అభ్యర్థి ఒక్క దరఖాస్తును మాత్రమే పంపవలెను. శాస్త్రవిద్యాలయంచేగాని, లేదా బోర్డుచేగాని నిర్వహింపబడిన మెట్రిక్యులేషన్ లేక దానికి సమమగు కనిష్ఠ పరీక్షలోను వచ్చిన సరాసరి మార్కులు శాతంపైననే సెలక్షన్లు ఆధారపడియుండి ఉన్నత విద్యార్హతలు, స్పోర్ట్స్ అర్హతలు కలిగియుండినచో బోనస్ మార్కులు కలుపబడును. సెలక్షన్లకుసంబంధించిన విషయములలో అభ్యర్థులలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరపబడవు. సెలక్టయిన అభ్యర్థులకు మాత్రమే పలితములు తెలుపబడును. సెలక్టయిన అభ్యర్థులు, నియామకానికి ముందు కీర్తిత శిక్షణపొందవలసి, శిక్షణకు, నియామకానికి ముందు సెక్యూరిటి కట్టవలసియుండును.

గత రిక్రూట్‌మెంటులో ఎన్నిక కాబడిన ఇతర జాతులు, షెడ్యూల్డుతెగల కులాల అభ్యర్థుల కనిష్ఠమార్కులశాతం వరుసగా 65.5, 55.7 మరియు 46.6.

శాఖల వివరములు

యూనిట్	రిజర్వు కానివి.	షెడ్యూల్డు కులాలకు	షెడ్యూల్డు తెగలకు	మొత్తం
పోస్టల్ డివిజన్				
అనంతపూర్	10	1	—	11
కడప	3	1	—	4
పశ్చిమ గోదావరి	4	3	—	7
కర్నూలు	5	3	1	9
కృష్ణా	10	1	1	12
మహబూబ్‌నగర్	5	2	1	8
నెల్లూరు	4	—	—	4
నిజామాబాద్	4	2	1	7
శ్రీకాకుళం	2	1	—	3
విశాఖపట్నం	5	1	1	7
ఆర్. ఎం. ఎస్. డివిజన్				
... జి. డివిజన్	6	1	2	9
ఇంజనీరింగ్ డివిజన్				
గుంటూరు	7	1	—	8
హైదరాబాద్	3	1	1	5
కర్నూలు	2	1	—	3
విజయవాడ	2	—	—	2
ఎ.టి.ఆర్. హైదరాబాద్	8	3	1	12
అసిస్టెంట్ ఇంజనీర్ సర్కిల్ స్టోర్ డిపార్టుమెంటు సికిందరాబాద్	2	—	1	3

DA—6 (610)/65.

పెత్తందారు

"జనాభా తగ్గుదలకు మార్గం"

ఇండియాలో సాలీనా 20 లక్షల కిలోల టెరిలిన్ నూలు

న్యూఢిల్లీ మార్చి 11 — ప్రస్తుతం మన దేశంలో సాలీనా 20 లక్షల కిలోగ్రాముల టెరిలిన్ నూలు తయారవుతున్నట్టు అంచనాలవల్ల తెలుస్తున్నది.

సాలీనా 20 లక్షల కిలోగ్రాముల టెరిలిన్ నూలును ఉత్పత్తి చేసే కర్మాగారం ఇప్పటికే దేశంలో ఒకటి నెలకొల్పారు. 4.50 లక్షల కిలోగ్రాముల నూలు ఉత్పత్తి పరిమాణం గల మరి రెండు యూనిట్లు నెలకొల్ప బడగలవని అధికార వార్తల ద్వారా తెలుస్తున్నది. ఆ రెండు యూనిట్లను నెలకొల్పడానికి వీటికి లైసెన్సులు మంజూరు చేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

నాగభూమి సమస్య

ప్రభుత్వ ఆశాభావంపై శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11— విప్లవ నాగ నాయకులను భారత ప్రభుత్వం వైఖరికి సుముఖంగా తీసుకురావడానికి ప్రయత్నించే అవకాశం ఇంకావున్నదని, ప్రభుత్వం నిరాశ చెందలేదని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ తెలిపారు.

నాగసమస్యకు పరిష్కారమార్గం కనుగొనడం దుస్తరమైనదనీ, అయితే ఇందుకు ప్రత్యామ్నాయమార్గం అవలంభించడంవలన నాగప్రజలకు తీరనికష్టనష్టాలు సంభవించగలవని ఆయన అన్నారు.

అందుచేత పరిష్కారమార్గాన్వేషణకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

నాగభూమి శాంతి సంఘం నుంచి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రాజీనామాచేసిన విషయమై శ్రీ ఎం. పి. భార్గవ, మరి ఇద్దరు పత్రికాప్రతినిధులు లేవనెత్తిన ప్రశ్నకు సమాధానమిస్తూ నేడు రాజ్యసభలో జయప్రకాశ్ నారాయణ్ తన రాజీనామాను ఉపసంహరించుకొన్నట్టయితే" ప్రభుత్వం హర్షించగలదని అన్నారు.

యు. పి. హోంమంత్రి ప్రవర్తనపట్ల నిరసన

విధానసభలో గందరగోళం జరిగి గంటసేపు వాయిదా: ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, మార్చి — 11

ఉత్తర ప్రదేశ్ విధానసభలో నిన్న హోంమంత్రి శ్రీ హర్‌గోవింద సింగ్ పోలీసు శాఖ వద్దను ప్రవేశపెడుతూ ప్రసంగించిన సందర్భంలో తీవ్రగందరగోళం చెలరేగిన ఫలితంగా సభ గంటసేపు వాయిదా పడింది.

17.69 కోట్ల రూపాయల మేర కుగల పోలీసుశాఖ వద్దను హోం మంత్రి ప్రతిపాదించారు.

ఒకదశలో ఉద్రిక్తత హెచ్చి, పోలీసు బడ్జెట్టుపై హోం మంత్రి ప్రసంగించడానికి అనుమతించరాదని. మరే మంత్రిగాని లేదా ముఖ్యమంత్రిగాని ఆ బడ్జెట్టును ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలాని, జోక్యం చేసుకున్నందున హోంమంత్రి తన విచారం ప్రకటించినందున పరిస్థితి కుదుటబడింది.

పోలీసు వద్దు ప్రవేశ పెట్టడానికి హోంమంత్రి (శ్రీ సింగ్ లేవగానే ప్రతిపక్ష సభ్యులు "సిగు సిగ్గు" అని కేకలు వేస్తూ పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవనెత్తారు.

రాష్ట్రంలో ఎల్లెడలా అరాచకత్వం వ్యాపించినదని, హత్యలు, లూటీలు, అవినీతి పెచ్చరిల్లి పోయినవని, అందుచేత హోం మంత్రి రాజీనామాన్ని విరమించుకొని ప్రతిపక్షాలు సిద్ధంగా లేవని శ్రీరామ్‌సుందర్‌పాండే నాయకత్వాన గల ఎస్. ఎస్. పి. పక్షం సభ్యులు సమావేశంనుంచి వాకౌట్ చేశారు.

"హర్‌గోవిందసింగ్ మురదాబాద్, పోలీసు మంత్రి "సిగ్గు సిగ్గు" అని పోటెత్తుచున్నట్టు కేకలు వేశారు.

తమపై (సభ్యులపై) పోలీసు నిఘా వుంచినందుకు, రాత్రివేళ పోలీసులు వెళ్ళి నిద్రలేపనందుకు (అరెస్టుచేయడానికి) సభ్యులు తనను అభినందించాలని హోంమంత్రి విచిత్రంగా వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యానం వినగానే మొత్తం ప్రతిపక్ష సభ్యులు కోపోద్రిక్తులై, ఈ వ్యాఖ్య హోం మంత్రి ఉపసంహరించుకొనాలని కోరారు.

సభ వాయిదా పడి తిరిగి సమావేశమైన తర్వాత ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలాని మాట్లాడుతూ, తాను సభలో లేనప్పుడు ఈ సంఘటన జరిగినందుకు విచారిస్తున్నానని. హోం మంత్రి కూడా సహనాన్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.

తన వ్యాఖ్యలు ప్రతిపక్ష సభ్యులందరికి వర్తించవని, తనను "మురదాబాద్" అని కేకలుపేసినవారికే వర్తిస్తవని హోంమంత్రి చెప్పారు. అయినప్పటికి ఆవేశంలో నోరు జారడం పొరపాటేనని ఆయన విచారం ప్రకటించారు.

స్పీకర్ కూడా హోంమంత్రిని మందలించారు.

ప్రధాని ఇందిరతో పిరుబిన్ భేటీ

సోవియెట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 11—సోవియెట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. వి. పిరుబిన్ నేపాల్ వెడుతూ నిన్న ఇక్కడ జరిగిన సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, ఢిల్లీలో సోవియెట్ రాయబారి శ్రీ బెనెక్టోవ్‌లు హాజరైనారు.

సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ పంపినట్లు శ్రీ పిరుబిన్ శ్రీమతి ఇందిరాగాంధికి సందేశం చదివారు. శ్రీపిరుబిన్ నేడిక్కడ నుంచి నేపాల్ బయలుదేరి వెళ్ళారు.

'పరాధీనతకంటే పస్తులుండుటమేలు'

ఇండియా పరిస్థితిపై శ్రీ కృష్ణమీనన్ వాఖ్య

కురుక్షేత్రం, మార్చి 11— ఆహారం కోసం భిక్షటన చేస్తూ, నిరంతరం ఆర్థిక సహాయంకోసం అన్వేషిస్తూ గౌరవ ప్రతిష్ఠలను తాకట్టుపెట్టే ఏ దేశంకూడా ఎంతో కాలం స్వతంత్రంగా వుండజాలదని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ జరిగిన కురుక్షేత్ర యూనివర్సిటీ అధ్యాపక, విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

పరులను ప్రాధేయపడడం కంటే, స్వశక్తిపై ఆధారపడుతూ పస్తులతో వుండడమే మేలని తాను భావిస్తున్నా నన్నారు.

ఇండో-పాక్ సంబంధాలను ప్రస్తావించి, రెండు దేశాలమధ్య సంఘర్షణ తలెత్తడానికి కాశ్మీర్ సమస్య కారణం కాదనీ, పాకిస్తాన్‌కుగల భారత వ్యతిరేక భావమే కారణమని శ్రీ మీనన్ అన్నారు.

సరిహద్దుల దెసగా విద్రోహులపలాయనం

మిజో తిరుగుబాటుదార్ల పట్టివేతకై మొత్తం జిల్లాలో సైన్యం గాలింపు

షిల్లాంగ్, మార్చి 11—

మిజోహిల్స్ జిల్లాలో చెలరేగిన సాయుధ తిరుగుబాటును అణచివేయడంలో సైన్యం గణనీయమైన ఫలితాలను సాధించినదని అధికార వర్గాలవారు చెల్లడించారు.

సైన్యం దాటికి తట్టుకొనలేక తిరుగుబాటుదారులు బృందాలుగా తూర్పున చిన్ కొండలకు, దక్షిణాన అరకాన్ రాష్ట్రం (బర్మా), పశ్చిమాన తూర్పు పాకిస్తాన్ దెసగా పలాయనం చిత్తగిస్తున్నట్టు ఇక్కడకు వార్తలు చేరాయి.

అయితే ఈ విద్రోహులు పొరుగు దేశాలలోనికి తప్పించుకు పోకుండా నిరోధించడానికి తగు కట్టుదిట్టాలను చేసినట్టు అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

ఈలోగా సైన్యం అటవీ ప్రాంతాలలోకి చొచ్చి వెదుకుతూ విద్రోహులకై గాలిస్తున్నదనీ, కోయ ప్రాంతాలు, మైదానాలు, పశ్చిమ, దక్షిణ, సరిహద్దు ప్రాంతాలలో కూడా విద్రోహుల పట్టివేతకై అన్వేషణ జరుగుతున్నది.

చంపై, లుంగ్లేలు లక్ష్యంగా సాగివెడుతున్న సైన్యాలు, దారిలో తిరుగుబాటు దారులతో ఘర్షణలను యెదుర్కొనవలసివస్తున్నా సంతృప్తికరంగా పురోగమిస్తున్నాయి.

బజాల్‌కు 90 మైళ్ళ దూరంలో బర్మా సరిహద్దుకు చేరువగా వున్న చంపై వెడుతున్న సైనికదళం సుమారు నగందూరం పైగా వెళ్ళింది. కమ్యూనికేషన్లు లేనందువల్ల సైన్యం ముందుకు వెళ్ళడం ఆలస్యమవుతున్నది.

లోతట్టు ప్రాంతాలలో వున్న గస్తీకేంద్రాలపై మెరుపు దాడులు జరిపి, వీరైనంత వస్తువాన్ని కల్లించి తిరుగుబాటుదారులు పారిపోతున్నట్టు వార్తలు అందాయి. అయితే గస్తీకేంద్రాలవారు సమర్థవంతంగా ఈదాడులను ఎదుర్కొని, త్రిప్పికొడుతున్నారు.

బజాల్‌లో పరిస్థితి మామూలు స్థాయికి వచ్చింది.

చాలిహా ప్రకటన

షిల్లాంగ్, మార్చి 11—అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా నిన్న రాష్ట్ర అసెంబ్లీలో ఒక ప్రకటనచేస్తూ మిజో హిల్స్ జిల్లాలో పరిస్థితి అదుపులోనికి వచ్చిందని, మరి రెండు రోజులలో యథాపూర్వకస్థితి నెలకొనగలదని అన్నారు. తిరుగుబాటుదారులపై సైనికదళాల చర్యలు క్రమబద్ధంగా అనుకున్నట్టు సాగిపోతున్నవని ఆయన అన్నారు.

సాయుధ పోలీసు దళంపై నాగాలదాడి

తీవ్రంగా కాల్పులు జరిగిన అనంతరం పలాయనం

ఇంఫాల్, మార్చి 11— ఉఖ్రుల్ సబ్‌డివిజన్‌లోని నింగ్‌చి అవుట్‌పోస్టు సాయుధ పోలీసుదళం ఒకదానిపై నిన్న 200 మంది నాగవిద్రోహులు దాడిచేసినట్టు ఇక్కడకు వార్తలు చేరాయి.

పోలీసు దళానికి, విద్రోహులకుమధ్య కాల్పులు జరిగిన అనంతరం విద్రోహులు సమీపంలోవున్న అడవులలోనికి పలాయనం చిత్తగించారు.

నాగాల కాల్పులవల్ల పోలీసు దళంలోని ఒక డ్రైవరుకు గాయాలు తగిలాయి.

కీన్యానుంచి కమ్యూనిస్టు దౌత్య ప్రతినిధుల బహిష్కరణ

నైరోబి, మార్చి 11—

ముగ్గురు రష్యన్లు, ఇద్దరు చెకోస్లొవాకియన్, ఒక చైనీయుని మొత్తం ఆరుగురు కమ్యూనిస్టులను కీన్యా ప్రభుత్వం తమదేశం నుంచి విన్న బహిష్కరించింది.

కీన్యా ఉపాధ్యక్షుడు ఒడింగా, ఒడింగా, మంత్రివర్గంలోని సహచరులలోగల వివాదాలను పత్రికా గోష్ఠిలో వెల్లడించినందుకు ప్రభుత్వం మందలించింది.

ప్రభుత్వంలోని అతివాదులలో ఒడింగా ఒడింగా ముఖ్యుడు.

నైరోబిలోని సోవియెట్ రాయబార కార్యాలయంలో ఇద్దరు ప్రథమకార్యదర్శులు వ్లాదిమిర్ కొడకొవ్, యూరియుకొవ్‌లను, చెకోస్లొవాకియా రాయబార కార్యాలయంలోని రెండవ కార్యదర్శి స్టానిస్లావ్ కుబిక్, చెక్ "సిటెకా" వార్తాసంస్థ విలేకరి ఇద్దుబెన్‌ను, సోవియెట్ "టాస్" వార్తాసంస్థ ప్రతినిధి వైకురిస్తిన్‌ను, చైనారాయబార కార్యాలయంలోని ఒక గుమస్తాను కీన్యా ప్రభుత్వం దేశంనుంచి బహిష్కరించింది.

ఈ ఆరుగురు కమ్యూనిస్టులు 24 గంటలలో దేశం విడిచి వెళ్ళిపోవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వీరిని బహిష్కరించడానికిగల కారణాలు చెంటనే తెలియరాలేదు.

కీన్యా ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై సోవియెట్, చైనా రాయబార కార్యాలయాలు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

బహిష్కరింపబడిన ముగ్గురు రష్యన్లు, ఇద్దరు చెకోస్లొవాకియన్‌లు నిన్నరాత్రి ఇక్కడనుంచి కీయరో బయలుదేరి వెళ్ళారు. చెకీన్ ఉద్యోగి నేడు ఇండియా మీదుగా స్వదేశానికి వెడతారు.

హజీపీర్ కనుమ నుంచి సేనల ఉపసంహరణ

కాశ్మీర్ ముఖ్యమంత్రి సమర్థన

జమ్మూ, మార్చి 11 — దేశాలవిద్యా వివాదాల పరిష్కారానికి బలప్రయోగం కూడదని, ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకొనరాదని ఇండియా ప్రకటించిన వైఖరిని తాష్కెంట్ ఒప్పందం బలపరుస్తున్నదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై మూడు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

తాష్కెంట్ ఒప్పందం ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించినదని, ముఖ్యంగా భారత ఉపఖండం ప్రజలకు శాంతి చేకూర్చినదని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్ సంప్రతింపులకు పీర్జాదా సచివస్థానాదని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు స్పష్టంచేసిందని అన్నారు.

ఒప్పందం ద్వారా లభించిన ప్రయోజనాలకు అనుగుణంగా, హజీపీర్‌వంటి కనుమలనుంచి భారతీయ సైనిక దళాలను ఉపసంహరించడం జరిగిందని ఈ చర్యను తాను బలపరుస్తున్నానని శ్రీ సాదిక్ పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో రక్షణ పీర్పాట్లు కట్టుదిట్టంగా కలవని సభవారికి ఆయన హామీ ఇచ్చారు.

హరిజన, గిరిజన జాబితా సవరణ

పార్లమెంటు సభ్యులతో చర్చ అనంతరమే తుదిరూపం

న్యూఢిల్లీ, మార్చి 11 — షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల పట్టికను సవరించే విషయానికి సంబంధించి ఈ తరగతులకు చెందిన పార్లమెంటు సభ్యులతో చర్చించడం జరుగుతుందని కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి ఎం. సంధ్రశేఖరన్ నేడు రాజ్యసభలో శ్రీందుర్గాదాస్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ సంప్రతింపుల అనంతరమే ఆ జాబితాలకు తుదిరూపం ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

తూర్పు జర్మనీకి ఇండియా ఇంజనీరింగ్ పరికరాల దిగుమతి

లీప్‌జిగ్, మార్చి 11— తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి శ్రీ స్టాంప్, వ్యాపార మంత్రి హార్స్ట్‌రోయెల్ మొదలైనవారు ఇండియాతో వాణిజ్యాన్ని అభివృద్ధిచేసే విషయాన్ని అనేక సార్లు చర్చించారు. ఇండియా నుంచి ఇంజనీరింగ్ పరికరాలు తూర్పు జర్మనీకి దిగుమతి చేసుకోవాలని వారు అన్నారు.

ఇండియా ఒక అధికార వాణిజ్య ప్రతినిధిని తూర్పు జర్మనీకి పంపి మార్కెట్ అవకాశాలను పరిశీలించాలని అన్నారు.

తాష్కెంట్ ప్రకటన ప్రాధాన్యం

యుగోస్లావియా ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11— శాంతియుత సహజీవనం, అలీన విధానాలు ప్రపంచ శాంతికి దోహదం చేయగలవని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యుగోస్లావియా ప్రధాని శ్రీ పీటర్ స్టాంబోలిచ్‌లు నిన్న ఇక్కడ వక్కాణించారు.

శ్రీ స్టాంబోలిచ్ గౌరవార్థం శ్రీమతి ఇందిరాగాంధి విందుచేసిన సందర్భంలో మాట్లాడుతూ అలీన, శాంతియుత సహజీవన విధానాలు వచ్చేళ్ళ క్రిందం ఎంత ముఖ్యమో, ఇప్పుడూ అంతే ముఖ్యమని చెప్పారు.

ఇటీవల కుదుర్చుకున్న తాష్కెంట్ ఒప్పందంవల్ల సహజీవన విధానంలో మన విశ్వాసం ఇనుమడించినదని ఆమె అన్నారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ స్టాంబోలిచ్ సమాధానమిస్తూ అలీన దేశాల సహకారం, కార్యకలాపాలు మరింత బలపడాలని, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల పురోగతికి తోడ్పడాలని చెప్పారు.

విజ్ఞతకు, శాంతికి తాష్కెంట్ ఒప్పందం తార్కాణమన్నారు.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటీ

తెనాలి పురపాలక సంఘమునకు నాలుగు రబ్బిష్ కార్డులు, ఎనిమిది సైటుసాయిల్ కార్డులు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు ది 22-3-66 సాయంత్రము 3 గంటల వరకు స్వీకరింపబడును. టెండరు డిపాజిట్టు రు. 40/-లు ది 21-3-66 సాయంత్రము 3 గంటల లోపుగా మునిసిపల్ ట్రెజరీలో నగదు రూపమున చెల్లించవలయును. షెడ్యూలు ఖరీదు రు 2/-లు ది 21-3-66న చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు మునిసిపల్ ఇంజనీరుగారిని కలసుకొని తెలుసుకొనవచ్చును.

తెనాలి. (సం) జె. మోహనరావు.
ది 8-3-66. సెక్రటరీ.

టెండరు నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటీ

రామచంద్రపురం మునిసిపాలిటీకి 1966-67 సంవత్సరంలో ఈ దిగువ నివహరించిన సామానులు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు శ్రీ మునిసిపల్ సెక్రటరీవారికి గాని, వారి అనుమతిపొందినవారికిగాని ది 21-3-1966వ తేదీ సాయంత్రం గం. 4.00లు వరకు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం గం. 4.30 లకు తెరవబడును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

ధరవత్తు షెడ్యూలు

ఆర్టికిల్	టెండరు డిపాజిట్
1. ట్యూబ్‌వెల్ ఆర్టికిల్స్	825-00 2-00
2 సైటింగుసామానులు	38-00 1-00
3. కిరసనాయిలు	23-00 1-00

(సం) ఆర్. రామారావు,
7-3-66. సెక్రటరీ.

టెండరు నోటీసు

కాకినాడ మునిసిపల్ ఆఫీసు

1966-67 సంవత్సరానికి విజయవాడ, తాడేపల్లి మరియూ మూర్తెల్ల సిమెంట్ ఫ్యాక్టరీల నుండి కాకినాడ వాటర్ వర్క్సుకు సిమెంట్ రవాణాచేయడానికి సీల్డ్ టెండర్లు 21-3-66 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకూ కాకినాడ మునిసిపాలిటీ కార్యదర్శి, ప్రత్యేక అధికారిచే గాని, లేక ఆయన ప్రతినిధిచే గాని తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం గం. 4.30 గంటలకు తెరవబడును. 19-3-66 వ తేదీన గాని అంతకు లోపుగా గాని మునిసిపల్ ట్రెజరీలో ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్‌ను చెల్లించవలెను. టెండరు డాక్యుమెంట్లు వాటి ఖరీదుల ప్రకారం చెల్లించినచో 19-3-66 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ మునిసిపల్ ఇంజనీర్ నుంచి పొందవచ్చును. ఏ రోజునైనను ఆఫీసు పనిచేయు వేళలలో మునిసిపల్ ఇంజనీర్ నుంచి ఇతర వివరములు పొందవచ్చును. ప్రతి పనికి టెండరు డిపాజిట్ రు. 100/-. టెండరు డాక్యుమెంట్లు: రు. 3-00 పైసలు.

గమనిక: చెక్‌లు అంగీకరించబడవు.

(సం) మీర్జా అన్వర్‌బేగ్,
ది 7-3-66. కార్యదర్శి.

గుడివాడ మునిసిపాలిటీ

నోటిఫికేషన్

1966-67 సంవత్సరానికి ఈ క్రింది అంశాలను సప్లయిచేయుటకు గుడివాడ మునిసిపాలిటీ ప్రత్యేక అధికారికి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఇవి గుడివాడ మునిసిపల్ కార్యాలయానికి 21-3-66 వ తేదీన ఉదయం 11, సాయంత్రం 4 గంటల మధ్య చేరవలెను.

ఆర్టికిల్ పేరు	టెండరు డిపాజిట్
1. కన్సర్వెన్సీ ఆర్టికిల్స్ సప్లయి చేయుట	రు. 100/-
2. కన్సర్వెన్సీ బుల్స్ సప్లయి చేయుట	రు. 100/-
3. స్వచ్ఛమైన ఆవుపాలు సప్లయి చేయుట	రు. 40/-
4. మలేరియా "బి" ఆయిల్ సప్లయి చేయుట (ఇండియన్ ఆయిల్ కంపెనీ మాత్రమే)	రు. 200/-

టెండరు ఫారములు, షరతులు 15-3-66 వ తేదీ తర

పశ్చిమ బెంగాల్‌లో తీవ్రరూపం దాల్చిన ప్రతిపక్షాల హర్తాల్

కలకత్తా తదితర ప్రాంతాలలో పోలీసులకు సహాయపడడానికై సేనల తరలింపు

కాల్పులలో 14 మంది మృతి: పెక్కుచోట్ల కర్ఫ్యూ విధింపు

కలకత్తా, మార్చి 11—

హుగ్లీ, బుర్ద్వాన్ జిల్లాలలో పోలీసులు జరిపిన కాల్పులలో కనీసం 14 మంది మరణించివుంటారు, అనేకమంది గాయపడడం జరిగింది.

కలకత్తాలో దక్షిణంగావున్న జాదవపూర్ ప్రాంతంలో పోలీసులకు సహాయంగా సైన్యాన్ని పిలిపించారు.

హుగ్లీ జిల్లాలో కొన్నాగర్‌వద్ద దుండగులు ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను చంపివేశారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో చెప్పారు.

రిషా శ్రీరాంపూర్ ప్రాంతంలోని అయిదుమైళ్ళ రైలుమార్గానికి సైనికులను కాపలాఉంచడం జరిగిందని ఆయన అన్నారు.

హుగ్లీ జిల్లాలో కర్ఫ్యూ విధింపు

హుగ్లీజిల్లాలోని 11 మునిసిపాల్టీ ప్రాంతాలలో సాయంత్రం ఆరుగంటల నుంచి ఉదయం ఆరుగంటలవరకు ఏడురోజుల పాటు కర్ఫ్యూ విధించారు.

144వ సెక్షన్

హుగ్లీ జిల్లాలోని శ్రీరాంపూర్, చందర్‌నాగూర్ సబ్ డివిజన్లలో 144వ సెక్షన్ విధించారు.

కేంద్ర మంత్రివర్గం సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 10—24 గంటల హర్తాల్ ఫలితంగా కలకత్తాలోను, దాని పరిసరాలలోను ఉత్పన్నమైన పరిస్థితిని ఉన్నత స్థాయిలో నేడు సమీక్షించారు.

సీనియర్ మంత్రులతోను, మంత్రివర్గంతోనూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమావేశం జరిపారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రినుంచి ప్రతి గంటకు కేంద్ర హోం మంత్రి శ్రీ నందాకు నివేదికలు వస్తున్నాయి. ఈ నివేదికలను తన మంత్రివర్గ సహచరులకు శ్రీ నందా వివరవస్తున్నారు.

హింసాత్మక రూపం ధరించి సైన్యాల సహాయం కోరవలసివచ్చిన పరిస్థితికి ఆందోళన వ్యక్తపరచారు.

బారక్‌పూర్ సబ్ డివిజన్‌లో కర్ఫ్యూ విధింపు

24 పరగణాల జిల్లాలోని బారక్‌పూర్ సబ్ డివిజన్‌లో రాత్రి ఎనిమిది గంటల నుంచి సూర్యోదయం వరకు కర్ఫ్యూ విధించారు. ఈ ప్రాంతాలలో 144 వ సెక్షన్‌కూడా విధించారు.

బాష్పవాయు ప్రయోగం: కాల్పులు

రాళ్ళు రువ్వుతూ దౌర్జన్యకాండ కొనసాగిస్తున్న అల్లరిమూకలను చెదరగొట్టడానికి ఉత్తర కలకత్తాలోని బియడాన్ వీధిలో పోలీసులు బాష్పవాయుప్రయోగం చేశారు.

ఒక పోలీసు శకటాన్ని అంబ్యులెన్సు వాహనాన్ని అల్లరి మూకలు తగుల బెట్టాయి.

పోలీసుల కాల్పులు

బెహాలాలోని బాలరామ్ వీధిలోను, తరబోల్లా రోడ్డులోను అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపారు. వివరాలు ఇంకా తెలియరాలేదు

సైనికుల కాల్పులు

నేటి సాయంకాలం భద్రకాళి (హుగ్లీజిల్లా) వద్ద అల్లరి మూకలపై సైనికులు కాల్పులు జరిపారు.

దారుణ సంఘటనలు: ముఖ్యమంత్రి వివరణ

రాష్ట్రంలో పలుప్రాంతాలలో 24 గంటల పాటు తొమ్మిది వామపక్షాల ఆధ్వర్యంతో జరుగుతున్న హర్తాల్, ఈ సందర్భంలో జరుగుతున్న అల్లర్లు ప్రభుత్వం ఆహార విధానానికి వ్యతిరేకంగా కాదని, ఇది రాజకీయమైన ఉద్యమమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి అన్నారు.

నేటి సంఘటనలను వర్ణిస్తూ ఇవి "కళ్ళు ఉన్నవారు ఎవరూ చూడలేదు" అని ఆయన అన్నారు.

కృష్ణనగర్, బసిరత్ ప్రాంతాలలో ప్రశాంత పరిస్థితి నెలకొనిఉన్నదన్నారు. హర్తాల్ ప్రతిచోట ఉన్నదన్నారు వామపక్షాలు దీనిని అవకాశంగా తీసుకున్నాయని ఆయన అన్నారు.

కలకత్తాలో కొన్ని చిన్న దుకాణాలు తెరవడం జరిగిందని, హౌరాలో ఒకటి. రెండు రేషనింగ్ దుకాణాలు తెరిచారని ఆయన అన్నారు.

నేడుజరిగిన పోలీసు కాల్పులలో హిందూ మోటార్సు, రిషా, కొన్నాగర్ రైల్వే స్టేషన్‌లో పదిమంది మరణించారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ తెలిపారు.

హిందూ మోటార్స్‌లో పోలీసులు 52 రౌండ్లు ప్రేల్చారు. ఆరుగురు మరణించారు

రిషా కాల్పులలో ముగ్గురు, కొన్నాగర్‌లో ఒకరు మరణించారు.

రిషా సెరమ్‌పూర్ ప్రాంతంలో నేటి ఉదయం పోలీసులకు, అల్లరిమూకకు మధ్య రెండుగంటలపేపు సంఘర్షణ జరిగినదని, అప్పుడు సైన్యాన్ని పిలిపించడం జరిగినదని అన్నారు.

ఈ సంఘటనలలోఇంకా పెక్కుమందికి గాయాలు తగిలినవని ఆయన చెప్పారు.

కలకత్తాలో తీవ్రపరిస్థితి లేదని ఆయన అన్నారు.

విజయవాడలో లారీ ప్రమాదం

విజయవాడ, మార్చి 10— నేటి సాయంత్రము లబ్బీపేట బందరురోడ్డుపై జరిగిన లారీప్రమాదంలో రిక్షా కార్మికుడు, పాఠశాలనుంచి తిరిగివస్తున్న ఇద్దరి పిల్లలు గాయపడ్డారు.

సాయంత్రం 5.30 ప్రాంతంలో లబ్బీపేటలో రోడ్డుపై వున్న వందలాది ప్రజలు శరవేగంతో మృత్యుకుహరంలాగా దూసుకొస్తున్నలారీ ధ్వనిని అంత దూరంలోనే విని సురక్షిత స్థానాలకు ప్రాణాలను అరచేతపట్టికొని తప్పుకొన్నారు.

లారీ వైపుకే అందరి దృష్టి మళ్ళింది వారి అనుమానాలు ధృవపడినాయి. కొన్ని సెకండ్లలోనే ప్రమాదం సంభంచినది.

లారీ డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

చెరకు ధర

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10—

1966-67 సంవత్సరంలో చెరకు ఉత్పత్తిదారులకు ఇప్పటి ధరలనే కొనసాగించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఈ ధర నిర్ణయం విషయమై నేడుఅత్యున్నత స్థాయిని పరిశీలన జరిగింది.

అలీన రాజ్యాలసభ

ఇంతలో జరిగే అవకాశం లేదని వార్త

న్యూఢిల్లీ, మార్చి 10— ఈ నెల చివరి భాగంలో అలీన రాజ్యాల సమావేశం జరపాలని ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలు చేసిన ప్రతిపాదన ఇంతలో కార్యరూపం దరించే అవకాశాలు కానరావడం లేదని నేటి రాత్రి ఇక్కడ అధికారవర్గాల వారన్నారు.

ఈ ప్రతిపాదనను గురించి ఇండియాతో కూడా సంప్రతింపులు జరిగినవని తెలుస్తున్నది.

కయిరో నుంచి చేరిన వార్తలనుబట్టి వియత్నాం, ఆఫ్రికాల పరిస్థితులపై చర్చకు కయిరోలో అలీనరాజ్యాల విదేశాంగ సమావేశం జరగాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ యుగోస్లావియాలు సూచించినట్టు తెలుస్తున్నది.

నేడు యుగోస్లావియా ప్రధాని భారత ప్రధానితో జరిపిన చర్చలలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది.

అయితే అధ్యతన భావిలో ఈ సమావేశం జరిగేఅవకాశం కనిపించడం లేదని అధికార వర్గాలవారన్నారు.

"తాష్కెంట్ ప్రకటన విజ్ఞతకు నిదర్శనం"

యుగోస్లావియా ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 10—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య కుదిరిన తాష్కెంట్ ఒప్పందం శాంతికి, విజ్ఞతకు నిదర్శనమని యుగోస్లావియా ప్రధాని పీటర్ స్టాంబొలిచ్ ప్రశంసించారు.

తన గౌరవార్థం భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ రాత్రిచేసిన విందులో, ఆయన ప్రసంగిస్తూ శాంతికోసం పాటుపడే వారికి తాష్కెంట్ ప్రకటన ప్రోత్సాహం కల్పించినదన్నారు.

వాస్తవ దృక్పథంతో సంయుక్తంగా కృషిచేస్తే రెండు పొరుగుదేశాల మధ్యగల ఎంతటి క్లిష్ట సమస్యలనయినా పరిష్కరించవచ్చునని ఈ ప్రకటన నిరూపిస్తున్నదని ఆయన చెబుతూ ప్రపంచశాంతి దృష్ట్యాను, ఇండియా,పాకిస్తాన్‌ల శ్రేయస్సుల దృష్ట్యాను ఈ ప్రకటనపట్ల తాము హర్షం తెలుపుతున్నామన్నారు.

ఇందిరాగాంధితో యుగోస్లావ్ ప్రధాని చర్చలు

యుగోస్లావియా ప్రధాని నేటిసాయంత్రం భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని సుమారు 45 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

వారు వియత్నాం పరిస్థితిని గురించి, ఆఫ్రికాలో ఇటీవల జరిగిన సంఘటనలను గురించి సంప్రతించినట్టు తెలుస్తున్నది.

వారు తిరిగి రేపు చర్చలు జరుపుతారు.

అలీన రాజ్యాల స్థితిని గురించి, అలీన విధానాన్ని పటిష్ఠం చేయడాన్ని గురించికూడా నేడు వారు చర్చించారని తెలుస్తున్నది.

వియత్నాం, ఆఫ్రికా స్థితిగతుల పరిశీలనకు కయిరోలో అలీన రాజ్యాల సమావేశం జరగాలన్న ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాల ప్రతిపాదన కూడా చర్చకు వచ్చినట్టు తెలియవచ్చింది.

ఈ చర్చలలో ప్రధాని ఇందిరాగాంధికి విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ దినేష్ సింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా, బెల్‌గ్రేడ్‌లోని భారత రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి తోడ్పడ్డారు.

యుగోస్లావియా ప్రధాని ప్రతినిధివర్గంలో ఢిల్లీలో విదేశాంగ రాయబారి డాక్టర్ ఉవాలిక్ కూడా వున్నారు.

ఎండమావులకు నిదర్శనలు ఆదర్శ చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— వరకట్నం నిషేధ చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం ఆమోదించి ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికి ఆ చట్టంకింద నిబంధనలను నేటికికూడా రూపొందించలేదు.

శ్రీ రామచంద్రరావు దేశపాండే నేడు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు జవాబుగా హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఈ విషయం తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే కోవకు చెందిన చట్టం ఆమోదించడం దృష్ట్యా కేంద్రం రూపొందించే నిబంధనలకోసం ఎదురు చూస్తున్నట్టు తెలిపారు.

కొందరి వద్దనుంచి పెద్ద నైజ ఆహ్వానాలు వస్తున్నవని, అలాంటి వారు మరొక పద్ధతిలో వరకట్నం తీసుకొంటున్నట్టు తాను భావిస్తున్నానని ప్రభుత్వం చర్య తీసుకొనగలదా అని శ్రీ విశ్వనాథం ప్రశ్నించారు. తాము చర్య తీసుకొనజాలమని హోం మంత్రి తెలిపారు.

విజయవాడ, మార్చి 11—పోరుమామిళ్ల వాస్తవ్యులు శ్రీ కొమ్మారెడ్డి వెంకటరత్నం తమ కుమార్తె సౌభాగ్యవతి నరళకుమారిని మద్రాసుకు చెందిన శ్రీ గడ్డిపాటి జగదీష్ చంద్రచౌదరి కుమారుడు చిరంజీవి కృష్ణమూర్తికి ఇచ్చి వదవతేదీన వైభవోపేతంగా ఇక్కడ వివాహమహోత్సవం జరిపారు.వధూవరులను పెక్కుమంది ప్రముఖులు ఆశీర్వదించారు.

ఇండియా, జోర్డాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు. ఇండియాలో జోర్డాన్ రాయబారి శ్రీ కెమాల్ హోమూద్ (ఎడమవైపు). కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషిని (ఎడమనుంచి రెండవవ్యక్తి) చూడవచ్చు

ప్రస్తుత పంజాబ్‌లోని గిరిజన ప్రాంతాలు

హిమాచల్ ప్రదేశ్‌లో విలీనం

కాగలవని కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10—

పంజాబీ రాష్ట్రభాషగా పంజాబీ సుబాను ఏర్పాటు చేసినప్పుడు ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలను హిమాచల్ ప్రదేశ్‌లో విలీనంచేయడం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ చెప్పారు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానంపై పత్రికా విలేకరులు వివరణను కోరగా శ్రీ కామరాజ్ పైవిధంగా చెప్పారు.

వందాల్‌లో హరియానా ప్రాంతం ఏర్పాటుచేయనున్న పంజాబీ రాష్ట్రంలో ఉండగలదా అని ప్రశ్నించగా పంజాబీ రాష్ట్ర భాషగా ఉండడానికి హరియానా ప్రాంతంవారు అంగీకరిస్తే వారు అందులో ఉండవచ్చుననికాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు.

ప్రస్తుత పంజాబ్‌లోని ఏప్రాంతమయినా పంజాబీ రాష్ట్రంలో ఉండవచ్చునని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

పంజాబీ రాష్ట్ర భాషగా ప్రస్తుత పంజాబ్ యథాతథంగా ఉండే అవకాశం కలదా అని ప్రశ్నించగా ఆ సావకాశాన్ని కూడా త్రోసివేయలేమని ఆయన అన్నారు.

ఒక విలేకరి నిన్నటి వర్కింగ్ కమిటీ వారు పంజాబ్ రాష్ట్రంలో విభజన ఉంటుందని ఉద్దేశించారా? పంజాబ్ విభజన జరగరాదన్న దృక్పథాన్ని మీరు కలిగివున్నారు కదా!

శ్రీ కామరాజ్ : భారతదేశం అంతటా భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటుచేశాము ఇక్కడకూడా అదే సూత్రాన్ని మేము అమలుపరచాము. ఆ సూత్రాన్ని అమలు పరుస్తూ, పంజాబ్ రాష్ట్రాన్ని విభజన చేయకుండా ఉండే సావకాశంకూడా లేకపోలేదు

పంజాబీ రాష్ట్రాన్ని లేదా హరియానా ప్రాంతాన్ని ఏర్పాటుచేసే సందర్భంలో ప్రస్తుతం గల పంజాబ్‌నుంచి మినహా ఇతర ప్రాంతాలను చేర్చడం జరగదని వర్కింగ్ కమిటీ స్పష్టపరచిందని ఆయన అన్నారు.

కేంద్రం చర్యలు

పంజాబీ రాష్ట్రం ఏర్పాటుచేయాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆదేశాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం తీసుకొనవలసిన వివిధ చర్యలను కేంద్రం లాంఛనప్రాయంగా పరిశీలిస్తున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

ఏది ఏమైనా ఈ చర్యలను నిర్ణయించడానికి కొద్దిరోజులు పడుకుంది.

దేశంలో 17వదిగా వుండే ఈ కొత్త రాష్ట్రం సరిహద్దులు గుర్తించడానికి ఉన్న అధికార సంఘం ఏర్పాటుచేయాలా లేదా అన్నప్రశ్న పరిశీలనలోవుంది, హుకుంసింగ్ కమిటీ నివేదిక అందిన తరువాత ఈ విషయమై చర్యలనుకొనవచ్చునని తెలుస్తున్నది.

హుకుంసింగ్ కమిటీ తన చర్చలను నేడు ముగించింది. నివేదికకు తుదిరూపం ఇవ్వడానికి 15 వ తేదీన తిరిగి సమావేశం అవుతున్నది.

శ్రీయుతులు నందా, సంజీవరెడ్డి, చావన్, జగజీవన్‌రామ్‌లతో కూడిన పంజాబీ సుబాకు సంబంధించిన మంత్రివర్గం ఉపసంఘం కొనసాగుతున్నదని కూడా తెలుస్తున్నది.

కొత్త రాష్ట్రం ఏర్పడబోవన్న నిర్ణయాన్ని అనుసరించి తీసుకొనవలసిన చర్యలను వీరు పరిశీలిస్తారు.

నేటి ఉదయం మంత్రివర్గ సమావేశం లాంఛనప్రాయంగాను, తరువాత మామూలుగాను జరిగింది.

వర్కింగ్‌కమిటీ తీర్మానం సాధకబాధకాలను మంత్రివర్గం సభ్యులకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, హోం శాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా వివరించారనికూడా తెలుస్తున్నది.

పార్లమెంటు కమిటీ సభ్యుల సమావేశం

పంజాబీ సుబా సమస్య పరిశీలనకు లోక్‌సభ స్పీకర్ శ్రీ హుకుంసింగ్ అధ్యక్షతనచెప్పారు.

"భూమిశిస్తు విధానం సంస్కరించాలి"

అసెంబ్లీలో విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 11 — (రెవిన్యూ పద్దుపై నిన్న అసెంబ్లీలో జరిగిన చర్చ ముఖ్యభాగాన్ని నిన్ననే ప్రచురించాము. మిగిలిన వివరాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము.)

కమతాల ఎరిమితి చట్టం వల్ల 81 వేల ఎకరాలు లభించగలదని ప్రభుత్వం భావించిన పద్దతికి అదనంగా లభించిన భూమి 58 వేల ఎకరాలు మాత్రమేనని చర్చను ముగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎస్.పాదరావు చెప్పారు.

భూమిశిస్తు విధానాన్ని పూర్తిగా సంస్కరించాలని ఆయన అన్నారు.

కొత్తగూడెం, భద్రాచలంలోని రెవిన్యూ డివిజనల్ అధికారులు అవినీతికి గురయినారని, ప్రభుత్వం దీనిని విచారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వేయి కల్లుదుకాణాలను సహకార వ్యవస్థ అధీనంలోకి తీసుకువడానికి ప్రభుత్వానికి రొమ్మిది సంవత్సరాలు పట్టిందని, మిగిలిన నాలుగువేల దుకాణాలను సహకార సంస్థలుగా మార్చడానికి ప్రభుత్వానికి ఎంతకాలం పడుతుందోనన్న అభిప్రాయాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. ధర్మభిక్షం అన్నారు

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ప్రారంభించడంలో జరుగుతున్న జాప్యం పట్ల కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. సుబ్బయ్య విచారం వెలిబుచ్చారు.

టేకచంద్ కమిటీ నివేదిక

రచుకు అనుకూలంగా ఉన్న భాగాలని మాత్రమేకాక టేకచంద్ కమిటీ నివేదికను పూర్తిగా ప్రభుత్వం ప్రకటించాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

కోర్టువారి ఎదుట అంగీకరించిన విధంగా శిస్తు వసూలుకు సంబంధించి ప్రభుత్వం రెండు రసీదులు జారీచేయడం లేదని ఆయన అన్నారు.

రెవిన్యూబోర్డును వెంటనే రద్దు చేయాలన్నారు.

హరిజనులకు, సైనికులకు విభజనచేయడానికి అవకాశం లేకుండా బంజరు భూములను పెద్దభూస్వాములు ఆక్రమించుకున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. రాములు అన్నారు.

అసెంబ్లీలో సభ్యుల ప్రసంగాల ధోరణి

శ్రీ భాట్టం అభిప్రాయానికి డిప్యూటీ స్పీకర్ తిరస్కృతి

హైదరాబాద్, మార్చి 11— "ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభలో వాగ్వాయుద్ధం, ముష్టియుద్ధం జరుగుతున్న" దన్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని నేడు డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ్‌నాయక్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అటి సంఘటన చెప్పడం ఎరగదని శ్రీ నాయక్ అన్నారు.

శ్రీ శ్రీరామమూర్తిమాట్లాడుతూ, శ్రీ తెన్నేటి విశ్వనాథం నిర్తవిమర్శ చేయగలిగినప్పటికీ, కొందరు ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలు వరుషంగా వుంటున్నవని వ్యాఖ్యానించారు.

అంత ప్రతిపక్ష నాయకుడు శ్రీ వెంకటేశ్వర్లు కాంగ్రెసు సభ్యుని వ్యాఖ్యలపట్ల ఆక్షేపణ తెల్పుతూ, అది మొత్తం సభపై నిందారోపణ అని అన్నారు, తాను ప్రతిపక్షం తరపునేకాక కాంగ్రెసు తరపున కూడా నిరసన తెల్పుతున్నానని ఆయన చెప్పారు.

అవినీతి నిర్మూలన

(1 వ పేజీ తరువాయి)

నవని, అందువల్ల హత్యలు, ఇతర నేరాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నవని ఈ శాఖ పద్దుపై అసెంబ్లీలో నేడు జరిగిన చర్చలో పలువురు సభ్యులు విమర్శించారు.

చర్చను ప్రారంభించిన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య కర్నూలు, తదితర రాయలసీమ జిల్లాలలో లైసెన్సులు లేని మారణాయుధాలు చాలమంది దగ్గరవున్నవని ఏర్పాడు చేసి తక్షణం వాటిని స్వాధీనం చేసుకొనాలని కోరారు..

హుస్సేన్ సాగర్ నీటిపై తేలుతూ కనిపించిన రెండు శవాలకు తగు దర్యాప్తు జరపకుండా పోలీసులు అంత్య క్రియలకు ఏర్పాటు చేశారని, ఈ ఉదాసీన భావం మరికొన్ని ఇలాంటి సంఘటనలు జరిగేందుకు దోహదం చేయగలదని ఆయన అన్నారు.

కొన్ని నిదర్శనాలను ఉదహరిస్తూ విజయగ్రామాలలో భూస్వాములు తుపాకులు పట్టుకొని స్వైర విహారంచేస్తుంటే పోలీసులు వారినుంచి లంచాలు పుచ్చుకొని చేదలకు రక్షణ కల్పించడంలేదని శ్రీ సుబ్బయ్య అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఇ బలరామరెడ్డి ప్రసంగిస్తూ హత్యానేరాల విషయంలో పోలీసులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించడంలేదనిదర్యాప్తు సక్రమంగాలేకపోవడం వల్లనే న్యాయస్థానాలలో కేసులు కొట్టివేతకు గురి అవుతున్నవని అన్నారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ పోలీసు జవాన్లకు కనీసం క్లర్కుజీతం ఇవ్వాలని, శ్రీకాకుళం జిల్లాకు పోలీస్ సూపరింటెండెంట్ ఆఫీస్ విశాఖజిల్లాలో కాక శ్రీకాకుళంలోనే వుండాలని అన్నారు. పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేకపు అలవెన్సు ఇవ్వాలన్నారు.

మజ్లిస్ సభ్యుడు శ్రీ ఒవైసీ ప్రసంగిస్తూ, నగరంలో దౌర్జన్యాలు అధికమై, గూండాల రాజ్యం నడుస్తున్నదని తీవ్రంగా విమర్శించారు.

దౌర్జన్యానికి గురైన వారు ఫిర్యాదు చేసుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వెడితే గూండాలు వారిపై పోలీసుల సమక్షంలోనే దాడి చేస్తున్నారంటూ ఆయన కొన్ని ఉదాహరణలు పేర్కొన్నారు.

నూటికి ఆరవై నేరాలు విచారణ లేకుండానే పోతున్నవని, పోలీస్ అధికారులలో లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీరామచంద్రరావు దేశపాండే అన్నారు.

వర్గతత్వాన్ని, మత విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు, రచనలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకొనాలని శ్రీ వందేమాతరం రామచంద్రరావు కోరారు.

ఉర్దూను ప్రాంతీయ భాషా ప్రతిపత్తి కల్పిస్తూ శాసనం ఎందుకు అవసరమో బోధపడడం లేదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ధర్మభిక్షం మాట్లాడుతూ నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలో పోలీసులు కాంగ్రెసుపట్ల పక్షపాతం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

శ్రీ ఎం. ఎం. హషీమ్ (కాంగ్రెస్) మతతత్వలమీద గట్టిచర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీ సి. బలిరెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ కడపజిల్లాలో గనుక పోలీసులు నిజాయితీని, సామర్థ్యాన్నిప్రదర్శిస్తే భావీ కేసులు తగ్గిపోగలవని అన్నారు.

విజాయితీ గలిగిన పోలీసు అధికారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఆయన అన్నారు. మెరిట్ బహుమతులు పొందే అధికారులకు ప్రత్యేక ప్రమోషన్లు ఉండాలని ఆయన అన్నారు.

ఇందిరాగాంధితో యుగోస్లావ్ ప్రధాని చర్చలు సమాప్తి

—పెక్కు సమస్యలపై ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 11—

యుగోస్లావియా ప్రధాని పీటర్ స్టాంబొలిక్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిల మధ్య చర్చలు నేడు సమాప్తమైనవి.

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై వీరిద్దరిమధ్య ఏకాభిప్రాయం వ్యక్తమైనది.

నేటి సాయంత్రం సుమారు నూరు నిమిషాలపాటు వీరిద్దరి మధ్య జరిగినచర్చలు స్నేహ సుహృద్భావపూర్వకంగాను, నిష్కర్షగాను, ప్రయోజనకరంగాను వున్నవని అధికార ప్రతినిధి ఒకరు అభివర్ణించారు.

అంతర్జాతీయ పరిస్థితిపై తాము ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకున్నట్టు ప్రధానులిద్దరు తెలిపారు.

వారు వియత్నాం, చైనా, ఆఫ్రికాల సమస్యలను గురించి, చైనా, రష్యా సంబంధాలను గురించి ముఖ్యంగా చర్చించారని, ఈ సమస్యలపై ఉభయులమధ్య చాలవరకు ఏకాభిప్రాయాలు వ్యక్తమైనవని అధికార ప్రతినిధి చెప్పారు.

నగరంలో దౌర్జన్యాలు అధికమై, గూండాల రాజ్యం నడుస్తున్నదని తీవ్రంగా విమర్శించారు.

దౌర్జన్యానికి గురైన వారు ఫిర్యాదు చేసుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వెడితే గూండాలు వారిపై పోలీసుల సమక్షంలోనే దాడి చేస్తున్నారంటూ ఆయన కొన్ని ఉదాహరణలు పేర్కొన్నారు.

నూటికి ఆరవై నేరాలు విచారణ లేకుండానే పోతున్నవని, పోలీస్ అధికారులలో లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీరామచంద్రరావు దేశపాండే అన్నారు.

వర్గతత్వాన్ని, మత విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు, రచనలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకొనాలని శ్రీ వందేమాతరం రామచంద్రరావు కోరారు.

ఉర్దూను ప్రాంతీయ భాషా ప్రతిపత్తి కల్పిస్తూ శాసనం ఎందుకు అవసరమో బోధపడడం లేదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ధర్మభిక్షం మాట్లాడుతూ నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలో పోలీసులు కాంగ్రెసుపట్ల పక్షపాతం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

శ్రీ ఎం. ఎం. హషీమ్ (కాంగ్రెస్) మతతత్వలమీద గట్టిచర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీ సి. బలిరెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ కడపజిల్లాలో గనుక పోలీసులు నిజాయితీని, సామర్థ్యాన్నిప్రదర్శిస్తే భావీ కేసులు తగ్గిపోగలవని అన్నారు.

విజాయితీ గలిగిన పోలీసు అధికారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఆయన అన్నారు. మెరిట్ బహుమతులు పొందే అధికారులకు ప్రత్యేక ప్రమోషన్లు ఉండాలని ఆయన అన్నారు.

మంత్రులు జవాబులు చెప్పలేరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— రాష్ట్ర శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు మంత్రి డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య సమాధానాలు చెప్పనలేకపోయారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చికాకుపడినట్టు కనిపించింది.

స్వల్పవ్యవధి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి అంగీకరించేముందు మంత్రులు కొంత ఆలోచించాలని సమాధానాలు చెప్పవలసిన ప్రశ్నలనే తీసుకొనాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

దేవరకొండ పంచాయతీసమితి విద్యా విస్తరణ శాఖాధికారిపై ప్రభుత్వానికిఫిర్యాదులు పంపిన విషయాన్ని శ్రీ పెద్దయ్య పంపిన స్వల్పవ్యవధి ప్రశ్నకు పంచాయతీరాజ్ శాఖామంత్రి సమాధానం చెప్పనమీదట ముఖ్యమంత్రి పై విధంగా వ్యాఖ్యానించారు.

ప్రముఖ్యతనిచ్చి ఆరోపణలు రాలేదని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య సమాధానం చెప్పారు.

విద్యా విస్తరణ శాఖాధికారిపై ఫిర్యాదులను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్‌కు, ఫిర్యాదులుగల నకలుప్రతిని మంత్రిగారికి పంపామని సభ్యులు పేర్కొనగా, మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య సమాధానమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్‌నుంచి తాను నివేదిక కోరానన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ నీల్లలమూరి వెంకటేశ్వర్లు పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తి విద్యాశాఖ డైరెక్టరు ఫిర్యాదు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదుచేసినట్టుకాదా అని, విద్యాశాఖ డైరక్టర్ ప్రమేయంలో భాగం కాదా అని ప్రశ్నించారు.

సచివాలయానికి గాని, లేక మంత్రులకుగాని ఫిర్యాదులు చేస్తే ప్రభుత్వానికి చేసినట్టు అవుతుందని మంత్రి చెప్పారు.

ఈ సమయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని విద్యాశాఖ డైరెక్టర్ ప్రమేయంలో జరుగుతున్న పరిపాలనలో తాను జోక్యం చ

శ్రీశైలంప్రాజెక్టు నిర్మాణానికి ధనం

కేంద్రప్రభుత్వం సమకూర్చాలని రాష్ట్రం అభ్యర్థన: అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 10 — శ్రీశైలం ప్రాజెక్టుకు అవసరమైన ధనాన్ని సమకూర్చే బాధ్యతను స్వీకరించ వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రం కోరిందని, ఈ విషయంలో కేంద్రం జవాబుకై నిరీక్షిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ నర్సేశ్వరరావు, మరి కొందరు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ పరిహారం చేతికి రావడానికి ఎక్కువకాలం ఎత్తే భారీ, బహుళార్థక ప్రాజెక్టులకు ఆర్థిక వనరులను సమకూర్చే బాధ్యత కేంద్రం స్వీకరించాలన్న మన విధానానికి అనుగుణంగా ఈ అభ్యర్థనను చేయడం జరిగినట్టు వివరించారు.

అనుబంధ ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థనపైగాని, తానుగా కాని కేంద్ర ప్రభుత్వం జల విద్యుత్ ప్రాజెక్టులను రాష్ట్రాలలో నిర్మించి, వాటినుంచి వస్తున్న విద్యుచ్ఛక్తిని రాష్ట్రాలకు లభ్యం చేయవచ్చని జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం సూచించిందని, ఈ సూచనపై జాతీయాభివృద్ధి మండలి, ప్లానింగు కమిషన్ల నిర్ణయానికై వేచియున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ ఉపసంఘం సూచన అమోదింపబడితే కొత్తగూడెం థర్మల్ కేంద్రాన్ని కూడా స్వీకరించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

రాయలసీమలో ఖనిజాల సర్వే

శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ కె. రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు అర్థికమంత్రి జవాబిస్తూ గమలసర్వేశాఖవారు రాయలసీమలో భూగర్భ సర్వేకార్యక్రమాన్ని జరుపుతున్నారని చెప్పారు.

కర్నూలు జిల్లాలో స్వర్ణకారులకు అప్పు

రెండులక్షల పంపకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 11— కర్నూలు జిల్లాలో నుమారు రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం స్వర్ణకారులకు ఋణం ఇచ్చినదని జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ పి. రామచంద్ర రెడ్డి మొన్న తెల్పారు.

72 మంది స్వర్ణకారులు ఋణాలు కోరారని. ఇప్పటికి 61 మందికి మంజూరు చేశామని. ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షలు స్వర్ణకారులకు పంచామని శ్రీ పి. రెడ్డి వివరించారు.

కర్నూలు జిల్లా సంగీత, నాటక పోటీలు

కర్నూలు, మార్చి 11— జిల్లా సమాచార, ప్రజా సంబంధాల శాఖవారు ఇటీవల ఇక్కడ జిల్లా స్థాయి సంగీత, నాటకపోటీలు ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజా సంబంధాల శాఖాధిపతి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

పట్టణ ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన "ఏకీకృత చదువులు" నాటికకు ప్రథమ బహుమతి, ప్రభుత్వ బోధనాధ్యాపక శిక్షణాలయంవారు ప్రదర్శించిన "భక్తశబరి" నాటికకు ద్వితీయ స్థానం లభించాయి. ఉత్తరు నటుడుగా చిరంజీవి కె. రవిశోభన్, ఉత్తమ గాయనిగా కుమారి విమలమ్మ వచ్చారు. సర్వశ్రీ కె. వి. శివశర్మ, వి. రామయ్య, పి.జి. సత్యనారాయణ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. శ్రీయుతులు కె. ఎస్. లక్ష్మణరావు, వై. శాంతారావు కార్యక్రమ నిర్వహణకు సహకరించారు.

బళ్లారిలో మశూచి వ్యాప్తి

30 మంది మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్లారి, మార్చి 11— పట్టణంలో గత పది రోజులుగా మశూచివ్యాధి సోకి 30 మంది మరణించారు. వీధుల వేపున ఒక్క కొలుబజారులోనే పలువురు ఈ వ్యాధివల్ల చనిపోయారు.

మునిసిపల్ ఆరోగ్యశాఖవారి వద్ద సరపడినంత వాక్సినేషన్ లేకపోవడం వల్ల ఈ వ్యాధివి అదుపులోకి తేలేకపోతున్నట్టు తెలియవచ్చినది.

సామర్లకోటలో శ్రీ సాయిబాబా సంస్మరణోత్సవాలు

కాకినాడ, మార్చి 11— ఇటీవల పదిరోజులపాటు సామర్లకోట శ్రీ ఆంధ్ర సాయి గీతా సమాజం ఆధ్వర్యాన శ్రీ సాయి మందిరంవద్ద సమ్మరణోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

సౌత్ - సెంట్రల్ రైల్వే జోన్ ఏర్పాటులో సిబ్బందికి న్యాయం

జరుపవలెనని బోర్డుకు విజయవాడ సభలో విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 11 — సౌత్-సెంట్రల్ రైల్వే జోన్ రూపొందుతున్న సందర్భంలో రైల్వే కార్మికు లెదుర్కొనవలసిన సమస్యలను గురించి చర్చించే నిమిత్తం దక్షిణ రైల్వే కార్మిక సంఘం ఆధ్వర్యాన విజయవాడ డివిజనల్ కార్యాలయాలలోని కార్మికుల సమావేశం మొన్న జరిగింది. "మధ్యరైల్వే కార్మికుల సంఘం" ఉపాధ్యక్షులు శ్రీ సోమశేఖరం కొత్త జోన్‌లో చేర్పనున్న విజయవాడ, హుబ్లీ, సికింద్రాబాద్, షోలాపూర్ డివిజన్లలోని కార్మికులు ఎదుర్కొనవలసిన సాధక బాధకాలు వివరించారు.

సభకు విజయవాడ డివిజనల్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ సోమశేఖరం మాట్లాడుతూ రైల్వే బోర్డు, కొత్త జోన్ హెడ్‌క్వార్టర్స్‌కు కావలిసిన సిబ్బందిని దక్షిణ, సెంట్రల్ రైల్వేలనుంచే కాక, ఇతర రైల్వేలనుంచి కూడా వలంటీర్లను పిలిపించడం అన్యాయమని, కొత్తజోన్ రూపొందించడంలో సంబంధంలేని రైల్వేలనుంచి, డివిజన్లనుంచి వలంటీర్లను పిలువకూడదని, దక్షిణ, సెంట్రల్ రైల్వే హెడ్ క్వార్టర్స్‌నుంచికూడ కొత్త జోన్‌లో చేర్చే డివిజన్లం సంబంధించిన మేరకు మాత్రమే సిబ్బందిని తీసికొనవలెనని, మిగిలిన అలాటును కొత్త జోన్‌లో చేరే డివిజన్లనుంచి తీసికొనవలెనని అన్నారు.

ఈ సందర్భంలో బోర్డుకు సమర్పించదలచిన విజ్ఞాపనలోని అంశాలను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ సత్యనారాయణ విజయవాడ రైల్వే కార్మికులు తమకు ఎలాంటి అన్యాయాలు జరగకుండా చూసుకొనవలసిన అవశ్యకత కలదన్నారు.

సింహాచలం రైలుస్టేషన్

తరలించబోమని మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 11—వాల్తేరుకు సమీపాన వున్న సింహాచలం రైల్ స్టేషన్‌ను ఇప్పుడు వున్న ప్రదేశం నుంచి రెండు మైళ్ళ దూరానికి తరలించడానికి గల యోచనను వ్యతిరేకిస్తూ పెందుర్తి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి. అప్పలనరసింహం, గోపాలపట్నంకు చెందిన మరి కొందరు కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్, ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అండర్‌వాలాకు ఇటీవల వినతి పత్రాలు సమర్పించారు.

స్టేషన్‌ను మార్చితే సింహాచలంకు వచ్చే యాత్రికులకు ఇబ్బంది కలుగగలదని వారు ఆ వినతి పత్రంలో తెలియపరచారు.

రైల్వేల మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్, ఆగ్నేయ రైల్వే జనరల్ మానేజర్ శ్రీ అండర్‌వాలా ఇటీవల శ్రీ పి. అప్పలనరసింహంకు వ్రాసిన జవాబు లేఖలలో స్టేషన్ తరలించబోమని హామీ ఇచ్చారు.

విశాఖలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

విశాఖపట్నం, మార్చి 11—కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఇటీవల పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీ సి. బాలిరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, శాసన సభ్యులు శ్రీ ఆకులాపు లక్ష్మణదాసు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. విప్లవనేత వీరసావర్కార్ జీవిత విశేషాలను అనకాపల్లి మాజీ శాసన సభ్యులు శ్రీ దీశెట్టి అప్పారావు వివరించారు. సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు శ్రీ లక్ష్మణదాసు చేస్తున్న ప్రజాసేవలను ప్రశంసించారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. సూర్యారావు వందనసమర్పణతో సమావేశం ముగిసినది.

'దేశభక్త' శతవార్షికోత్సవం

ఈనెల 23 వ తేదీన జరుపవలసినదిగా విజ్ఞప్తి

అమలాపురం, మార్చి 11— ఆంధ్రోద్యమ మూలపురుషులో ఒకరయిన "దేశభక్త" శ్రీ కొండా వెంకటప్పయ్యపంతులు శతవార్షికోత్సవం ఈ నెల 23వ తేదీ ఉగాది నాడు వాడవాడలా జరపవలసినదిగా ఆంధ్ర మహాజన సభ అధ్యక్షులు శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు నేడొక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆ రోజున శ్రీ వెంకటప్పయ్య జీవిత విశేషాల గురించి ప్రసంగాలు చేయడమేకాక, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సమస్యలను కూడా చర్చించడం సముచితమని శ్రీ జి. వి. సుబ్బారావు సూచించారు.

బస్‌కిందపడి బాలుని దుర్మరణం

స్వర్ణముఖివద్ద సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, మార్చి 11— కంచి నుంచి కాళహస్తి వస్తున్న ఒక బస్‌కింద స్వర్ణముఖీ బ్రిడ్జి సమీపంలో బాలుడొకడు అక్కడికక్కడే మరణించాడు. కాళహస్తి అర్బన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మయ్య దర్యాప్తు చేస్తున్నారు. డ్రయివరుమీద కేసు నమోదు చేశారు.

కంచికచర్లలో బియ్యం అధిక ధరకు అమ్మిన వర్తకుని అరెస్టు

కంచికచర్ల, మార్చి 11— కంచికచర్ల వర్తకుడు వెంకటేశ్వరరావు అక్కడ కిలో బియ్యం కిలో 78 పైసలకు అమ్ముతున్నాడన్న అరోపణపై పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింహారావు అరెస్టుచేశారు. ఈ సందర్భంగా 11 బస్తాల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం పరచుకున్నారు. పోలీసుఇన్‌స్పెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు ఆధ్వర్యాన కేసు దర్యాప్తు జరుగుతున్నది.

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రీ రవిశంకర్ "సితార్" వాద్య ప్రదర్శన మిచ్చిన నాటి చిత్రం

విద్యాస్థాయి పెంపుదలకు ఉపాధ్యాయుల తోడ్పాటు

కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్ అభ్యర్థన

స్వల్పకాలిక బి. ఇడి. లకు పూర్తిజీతం ఇవ్వడానికి వీరవల్లిలో శ్రీ పి. కోటేశ్వరరావు హామీ

తేళ్ళపోలు, మార్చి 11— ఉపాధ్యాయులు తమ హక్కులతోపాటు బాధ్యతలు గుర్తించి స్కూల్ ఫైనల్ పరీక్షలలో ఉత్తమస్థాయి ఫలితాలు సాధించవలెనని మొన్న వీరవల్లిలో కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా గ్రాడ్యుయేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీతుర్లపాటి పూర్ణచంద్రరావు, కోశాధికారి శ్రీ ఎల్. వి. రామగోపాలంతో కూడిన ప్రతినిధివర్గం మొన్న వీరవల్లిలో ఛైర్మన్ శ్రీ కోటేశ్వరరావును కలుసుకొని విజ్ఞప్తి పత్రం సమర్పించారు. విజ్ఞప్తి పత్రం అంశాలను ప్రతినిధులు వివరించగా ఛైర్మన్ శ్రద్ధగా, సానుభూతితో విన్నారు.

సర్వీస్ రెగ్యులరైజ్ చేసే విషయంలో తగు చర్య తీసికొనగలమని, స్వల్పకాలిక బి. ఇడి. ఉపాధ్యాయులకు పూర్తి జీతం పొందడంవారి జాబితా అసోసియేషన్‌ద్వారా అందజేస్తే ఎట్టి ఆలస్యం లేకుండా ఉత్తరువులు జారీ చేయగలమని, ప్రభుత్వ ఉత్తరువు అందిన తక్షణం సెలెక్షన్ గ్రేడ్‌ను అమలుపరచగలమని శ్రీ కోటేశ్వరరావు హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తామెప్పుడూ సిద్ధంగానే వున్నామని, ఈ సందర్భంలో ఉపాధ్యాయసంఘం ప్రతినిధులు తమను ఏ వేళలో అయినా కలుసుకొనడానికి అభ్యంతరంలేదని, ఉపాధ్యాయుల ఇబ్బందులు తమకు తెలుసునని ఆయన వక్కాణించారు.

వీరవల్లి హైస్కూల్ వార్షికోత్సవం

వీరవల్లి, మార్చి 11— వీరవల్లిలోని పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతన మొన్న జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. జానకోటయ్య పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ గద్దె నాగభూషణం స్వాగత పత్రం చదివారు. శ్రీ కె. కోటేశ్వరరావు, విజయవాడ మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ ఉపన్యసించారు. పాఠశాల భవన నిర్మాణ ముఖ్యదాతలు శ్రీ యనమదల వెంకటసుబ్బయ్య, శ్రీమతి సీతమ్మ అతిథులకు విందుచేశారు.

శ్రీ పట్టపు దశరథరామయ్య వందన సమర్పణతో కార్యక్రమంసమాప్తమయింది.

ఉపాధ్యాయ బృందంచే రు. 1001 విరాళం

ఈ సందర్భంలో "శ్రీ కాకాని టీచర్స్ గిల్డ్‌హోమ్"నిర్మాణానికి వీరవల్లి హైస్కూల్ ఉపాధ్యాయ బృందం "పునర్జన్మ" నాటకం ప్రదర్శించి మొత్తం రు. 1001 లు జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుకు తమ వంతుగా అందచేశారు. జిల్లాలో ప్రథమంగా ఎక్కువ మొత్తం చందాలుచేసి అందచేసిన పాఠశాల ఇదేనని ఛైర్మన్ ప్రశంసించారు.

* * *

తాడేపల్లిగూడెం, మార్చి 11—ఏలిమా వారి మఠంలో వున్న శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు జ్యేష్ఠ పుత్రుడు సౌభాగ్యవతి కిన్నెర బాలకు శ్రీ దాసరి కృష్ణమ్మ చతుర్థ పుత్రుడు చిరంజీవి అప్పారావుకు ఇచ్చి ఇటీవల పెంటపాడులోని తమ స్వగృహంలో వివాహమహోత్సవం జరిపారు.

* * *

మంటాడ, మార్చి 11— కృష్ణాజిల్లా మంటాడలో శ్రీ గరికిపాటి జగన్నాథరావు ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి సుజని కుమారికి శ్రీ వమ్మెట వీరరామచంద్రరావు నాయుడు సోదరులు చిరంజీవి విమలేశ్వరరావుకు ఇచ్చి తొమ్మిదవ తేదీ రాత్రి వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిపారు. పెళ్ళికుమారి ప్రముఖులు వధూ వరులను ఆశీర్వదించారు.

దక్షిణాఫ్రికాలో ఈసారి జరిగే ఎన్నికలలో తెలిపారిగా రిపబ్లికన్ పార్టీ పాల్గొనున్నట్టు కేపటౌన్ వార్త.

వెయిట్‌లిఫ్టింగ్‌లో రష్యన్ వ్యాయామ నిపుణులు చేసే శిక్షణ

విజయవాడలో వచ్చే నెల ఒకటవ తేదీనుంచి ఏర్పాటు

విజయవాడ, మార్చి 11— ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్‌వారి సహకారంతో ఆంధ్ర ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్స్ అసోసియేషన్‌వారు ప్రఖ్యాత రష్యన్ వ్యాయామ నిపుణులు శ్రీ వి. ఎ. కజిన్ అధ్వర్యాన ఇక్కడ వచ్చేనెల ఒకటి నుంచి 30 వ తేదీవరకు వెయిట్ లిఫ్టింగ్ శిక్షణశిబిరం నిర్వహించనున్నారు.

చేరగోరేవారు "సెక్రటరి, ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్స్ అసోసియేషన్, కెనాల్ రోడ్, విజయవాడ-1" చిరునామాకు ఈ నెల 15వ తేదీలోగా తెలియజేయవలసిన సహాయకార్యదర్శి శ్రీ యు. శ్రీమన్నారాయణరావు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

ఈ శిబిరం దక్షిణ భారత స్థాయిలో జరగనున్నది.

రాజమండ్రిలో వెయిట్‌లిఫ్టింగ్, శరీర సౌష్టవం పోటీలు

రాజమండ్రి, మార్చి 11— ఇక్కడి శ్రీ గౌతమీ వ్యాయామ కళాశాల అధ్వర్యాన వచ్చే నెల పదవ తేదీన తూర్పు గోదావరి జిల్లా తృతీయ వెయిట్ లిఫ్టింగ్, శరీర సౌష్ఠవంలో "గౌతమశ్రీ" బిరుదు పోటీలు నిర్వహిస్తారు. పాల్గొనదలచినవారు వచ్చేనెల అయిదవ తేదీలోగా కార్యదర్శికి తెలియచేయవచ్చు.

విజయవాడలో ఇంజనీరింగ్, వైద్య కళాశాలల అవశ్యకత

పట్టణ కాంగ్రెస్ వర్కర్స్ ఫోరం వివరణ

విజయవాడ, మార్చి 11— విజయవాడ పట్టణ కాంగ్రెస్ పనివారలఫోరం శ్రీ ముదిలి వెంకటేశ్వరరావు అధ్యక్షత ఇటీవల సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేసింది.

విజయవాడలో వైద్య, ఇంజనీరింగ్ కళాశాలల స్థాపనకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించాలని తీర్మానించింది.

రాష్ట్రంలో అన్ని పట్టణాలలో కన్నా ఎక్కువ పన్నులు వసూలుకుంటడంచేత ఎక్కువ జనాభా వుండడంచేత, స్థానిక మునిసిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

ఇండియా, చైనా వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి బర్మా సంసిద్ధతను వ్యక్తం చేసినట్టు వెలువడిన వార్తలు నిజం కావని పాకిస్తాన్ ప్రభుత్వం ఖండించినట్టు రావల్పిండి వార్త.

పల్లెలు :: బస్తీలు

కూచిపూడి : శ్రీరామలింగేశ్వరస్వామి కళ్యాణమహోత్సవాలు ఇటీవల ఆరురోజుల పాటు జరిగాయి. ధర్మకర్త శ్రీ సమస్త సుబ్రహ్మణ్యశాస్త్రి కళాకారులను ఉచితరీతిన సన్మానించారు.

కర్నూలు : మునిసిపల్ ఏరియాలోని ఉపాధ్యాయులు మొన్న సమావేశమై ఈ కింది కార్యవర్గంతో ఉపాధ్యాయ పరిషత్‌ను ఏర్పాటు చేసికొన్నారు : అధ్యక్షులు : శ్రీ జి. నరసింహులు, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు వెంకటరాయుడు, కార్యదర్శి : శ్రీ ఎం. పి. లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి : శ్రీ ఎన్. రాదయ్య, కోశాధికారి : శ్రీ ఎం. పురుషోత్తం, సభ్యులు : శ్రీయుతులు డి. వీరరత్నం, డి. వి. రమణయ్య, ఎ. రత్నం, తియ్యోటిపాలు, పి. పి. అశ్వర్థమయ్య.

తాడేపల్లిగూడెం : గణపవరం నల్లజర్ల, భీమడోలు పంచాయతీ సమితులలోని వారికి సంయుక్తంగా పెంటపాడులో జరిపిన గ్రామ లక్ష్మీ శిక్షణ శిబిరం 14 రోజుల కార్యక్రమం మొన్న ముగిసినది. గణపవరం సమితి అధ్యక్షులు శ్రీ జూపల్లి వెంకట్రామయ్య స్వాగతం చెప్పారు. భీమడోలు ప్రెసిడెంట్ శ్రీ వట్టి బంగారయ్య అధ్యక్షత వహించారు. సర్వశ్రీ జిల్లా పరిషత్ కార్యదర్శి జి. వి. రాయుపరాజు, ఫీరుడోలు, నల్లజర్ల బి. డి. ఓ.లు ఎ. వెంకటేశ్వరరావు, ఎస్. వి. ఎస్. సూర్యనారాయణరాజు, జిల్లా మహిళా సంక్షేమాధికారిణి కుమారి వక్కలాయి ప్రభృతులు ఉపన్యసించారు.

ఒంగోలు: ఈ నెల మూడవ తేదీ సాయంత్రం శ్రీ సరస్వతీ హిందీ విద్యాలయంలో బహుభాషా కోవిదులు శ్రీ గోపాల్‌రావు అవ్ సింగార్, శ్రీ బంసీధర్ విద్యామార్తాండ్ ఆకస్మిక మరణానికి సంతాప సభ జరిగింది. శ్రీ కె. వి. నరసింహాచార్య అధ్యక్షత వహించారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో ఫిలిండివిజన్‌చే చిత్రం తయారీ

ఏలూరు, మార్చి 11— భారత ఫిలిం డివిజన్‌వారు పశ్చిమగోదావరి జిల్లాలో "యూత్ ఇన్ ఇండియా" అనే చిత్రాన్ని తీయనంకల్పించారు.

సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ ఫిలిం డివిజన్ డైరెక్టర్ శ్రీ ఎ. ఎస్. తిరుమలై, ప్రొడక్షన్ మేనేజర్ శ్రీ గోపాల్ కె మహాదేవ మున్నగువారు జిల్లా పౌరసంబంధాల అధికారితో పశ్చిమ గోదావరి జిల్లాలో చిత్రం తీయడానికి కొన్నిప్రదేశాలను ఎన్నిక చేశారు. చిత్ర నిర్మాణం వచ్చే నెల నుంచి ప్రారంభ మవుతుంది.

గుడివాడ: ఈ నెల పదిమీద పడ తేదీ సాయంత్రం ఏర్పాటు ఉన్నతపాఠశాలలో 10వ తరగతి "బి" సెక్షన్ విద్యార్థులు సారస్వత సమితి అధ్యక్షురాలు కుమారి పైకపాటి సత్యవతి ఆధ్వర్యంలో "పేదరాసి పెద్దమ్మ" నాటకం ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఎస్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు. "విద్యార్థులు-క్రమశిక్షణ" గోష్ఠి జరిగినది.

తెరిగొప్పుల: ఇక్కడకు సమీపంగా వున్న చెన్నారులో "ఉగాదిపండుగ" ఉత్సవాలు ఇటీవల అయిదు రోజులపాటు జరిగాయి. కెన్నేరువారి "పైడిగూడెం", కూచిపూడి శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ "ఉషా పరిణయం", పెంపాడు టీచర్స్ యూనియన్ "కొత్తపంతులు", శ్రీ బి. వి. రంగారావు "గయోపాఖ్యానం" ప్రదర్శించారు.

భీమవరంలో దోమల బెడద

తగు నివారణ చర్యలకు పురపాలకసంఘం హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, మార్చి 11— భీమవరం పురపాలకసంఘం ఇటీవల శ్రీ జి. జగన్నాథరాజు అధ్యక్షతన సమావేశం జరిపింది.

కుక్కుటోగుల చిత్సకు నెయింటిమేరీ కుష్ఠు నివారణ కేంద్రానికి రు. 3 వేలు మంజూరు చేయింది.

తరువాత పురపాలకసంఘం, భీమవరంలో అంతటంతకూ ప్రబలిపోతున్న దోమల బెడదను గురించి చర్చించింది. న్యూఢిల్లీలోవున్న జాతీయ మలేరియా సంస్థకు కొన్ని దోమల్ని పరీక్షకు పంపి వాటి తగిన మందును వంపవలసిందిగా అభ్యర్థించడానికి పురపాలక సంఘం తీర్మానించింది.

కార్యక్రమం అరగంట జరిగిన పిదప వైస్ చైర్మన్ స్వంత పనిపై వెళ్లినందున వైస్-చైర్మన్ శ్రీ జి. శ్రీమన్నారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కౌన్సిల్ వచ్చే సమావేశం నాటికి పురపాలక సంఘం సిబ్బంది తగ్గింపు విషయంలో తాము కొన్ని సూచనలు అందించగలమని కార్యదర్శి శ్రీ పయ్యట్ అహ్మద్ ప్రకటించారు.

గుడివాడ బార్ అసోసియేషన్

శ్రీ ఉప్పలపాటి వీరభద్రరావు అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, మార్చి 11— కృష్ణాజిల్లా గుడివాడ న్యాయవాది సంఘం ఎన్నికలు తొమ్మిదవ తేదీన జరిగాయి. సంఘం అధ్యక్షులుగా శ్రీ ఉప్పలపాటి వీరభద్రరావు, కార్యదర్శిగా శ్రీ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పాలకవర్గం సభ్యులుగా శ్రీయుతులు తుమ్మలపల్లి రాజగోపాలరావు, దుగ్గిరాల జ్ఞానప్రసాద్, తాడంకి వెంకటపుణ్యోత్తమరావు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

అమలాపురంలో భీమా ఉద్యోగుల సదస్సు

అమలాపురం, మార్చి 11— ఇటీవల జీవిత బీమా సంస్థ ఉద్యోగుల అధ్వర్యాన యాంత్రీకరణకు వ్యతిరేకంగా సదస్సు జరిగింది.

అమలాపురం బ్రాంచి సెక్రటరీ శ్రీ బి. వ్యాసరావు సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక న్యాయవాది శ్రీ వారణాసి సూర్యనారాయణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. యాంత్రీకరణపై పట్టిలేవ సత్రాన్ని జీవిత బీమాసంస్థ ఉద్యోగుల సంఘం కార్యదర్శి సమర్పించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

కాళహస్తిలో నాటక పోటీలు

కాళహస్తి, మార్చి 11—చిత్తూరు జిల్లా కాళహస్తి శ్రీకారద నాటక కళాపరిషత్ కార్యవర్గం తొమ్మిదవ తేదీ సాయంత్రం సమావేశమై ఈ సంవత్సరం పౌరాణిక, సాంఘిక నాటకాల పోటీలు వచ్చే మేనెల రెండవ వారంలో నిర్వహించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. పోటీలలో పాల్గొనదలచిన నాటక సమాజాలవారు కార్యదర్శి వద్దనుంచి దరఖాస్తు పొందగలరు. వచ్చే నెల అయిదవ తేదీలోగా సంప్రదించవలసిన దని కోరారు.

విజయవాడ, మార్చి 11—పటమటకు చెందిన శ్రీ కొడాలి దశరథరామయ్య జ్యేష్ఠ కుమారుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు పీరవల్లికి చెందిన శ్రీ లంకా సత్యనారాయణ ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి కమలకుమారిని ఇచ్చి గత రాత్రి కన్యాదాన స్వగృహంలో వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిపారు. పెక్కుమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

ఆకాశవాణి

ఆదివారం, మార్చి 13

[శక 1887 ఫాల్గుణ 22]

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, సుప్రభాతం, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ప్రాంజలి, 7.30 అమరవాణి, 7.45 సుబ్రహ్మణ్యం, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 రి. సూర్యప్రభ: వయొలిన్, 1.00 రంగవల్లి, 3.00 "హిప్నాటిస్"-నాటిక, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 "సంఘ సంస్కర్త బ్రహ్మనాయుడు"-బుర్రకథ, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్య ప్రకటనలు, 7.30 సరసవినోదిని-సమస్యాపూరణం, 7.45 లలితసంగీతం, 8.00 రి. సూర్యప్రభ: వయొలిన్, 8.30 చిత్రతరంగిణి, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 పోకస్, 9.25 విరామసంగీతం, 9.30 సంగీతకచేరి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 లలితసంగీతం, 7.30 అమరవాణి, 7.45 అబ్దుల్ హమీద్, అబ్దుల్ హుస్సేన్: తుమ్రీ, మ॥ 12.30 చిత్రగీత్, 1.00 రంగవల్లి, 2.01 ప్రాదేశిక సంగీత్, 2.20 బాలవినోదం, 3.00 నాటిక, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 విజయవాడ వలె, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్యప్రకటనలు, 7.30 సమస్యాపూరణం, 7.45 "ఆరోగ్యానికి అణుశక్తి"-ప్రసంగం, 8.15 ఈ మాసపుపాట, 8.20 నగరవాణి 8.30 హైదరాబాద్ బి వలె, 8.45 పరిచయపత్రం, 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.15 అబ్దుల్ హమీద్, అబ్దుల్ హుస్సేన్: తుమ్రీ, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, నేటి చదువు, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

39.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.30 ఎస్. సి. సత్యనారాయణ, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.10 వాద్యసంగీతం, 2.20 హైదరాబాద్ ఎ వలె, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 8.30 చిత్రసీమ, 8.45 హైదరాబాద్ ఎ

రాష్ట్ర శాంతిభద్రతల మెరుగు పరిస్థితి

నేరాలు బాగాతగ్గినట్టు అసెంబ్లీలో హోంమంత్రి అలీఖాన్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11—

ఆంధ్రప్రదేశ్ హోంశాఖమంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడు శాసన సభలో మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగా పరిరక్షించబడ్డాయని ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో తప్ప మరెక్కడా మతకలహాలు చెలరేగలేవని అన్నారు.

పోలీసు శాఖ వద్దను అసెంబ్లీలో ప్రవేశపెడుతూ ఆయన పై విధంగా అన్నారు. 1966-67 సంవత్సరానికి పోలీసు శాఖ క్రింద రు 8,64,68,000 ఖర్చుకాగలదని అంచనా వేయబడింది. పాకిస్తాన్ దురాక్రమణ రోజులలో కూడా మత కలహాలు చెలరేగకుండా శాంతిభద్రతలను పోలీసులు కట్టుదిట్టంగా కాపాడగలిగారని హోంమంత్రి అన్నారు.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పోలీసు వద్దుమీద ఒక కోటి రూపాయలు అదనంగా ఖర్చవుతాయని అంచనా వేశారు.

గుర్తించబడిన నేరాలసంఖ్య బాగా తగ్గిపోయిందని ఆయన అన్నారు. గత సంవత్సరం వీటి సంఖ్య 32140 ఉంటే ఈసంవత్సరం 25,590 మాత్రమే ఉన్నాయనిఅంటే 22.31శాతంతగ్గిపోయాయని మంత్రిఅన్నారు.

నిజామపట్నం, కడప, కర్నూలు జిల్లాలలో ఖూనీ కేసులసంఖ్య పెరిగింది. కాని చిత్తూరు, నల్గొండ, కరీంనగర్, వట్టిమగోదావరిజిల్లాలలో అవిబాగాతగ్గాయి. మొత్తంమీద ఖూనీకేసులు పెరిగాయనే చెప్పాలి. గత సంవత్సరం 820 వుంటే ఈ సంవత్సరం 897 కు పెరిగాయి. అయితే పెద్ద దొంగతనాల సంఖ్య బాగా తగ్గిపోయింది.

మరొకవంక ఆత్మహత్యలు 3032 నుంచి 3064 కు పెరిగాయి. వీటిలో 1758 వ్యాధుల వల్ల చేసుకోబడ్డాయి.

పోలీసుల గృహ సౌకర్యాలకుగాను కేంద్రప్రభుత్వం 12.92 లక్షలు మంజూరు చేసిందని, మంత్రి అన్నారు దీని ఖర్చు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసినదానికంటే మించిపోవడంవల్ల రాష్ట్రప్రభుత్వం అదనంగా ఏమీ ఖర్చుచేయలేదని హోం మంత్రి అన్నారు.

అయితే ఈ సంవత్సరం జనవరిలో కేంద్ర ప్రభుత్వం 12.11 లక్షలు ఋణాన్ని మంజూరు చేసిందని దీనికి సరిపడ పోలీసుల గృహనిర్మాణ పథకం అమలు జరుగుతుందని ఆయన అన్నారు.

హోం గార్డ్స్ ఆర్గనైజేషన్‌ను ప్రస్తావించి దీని బలం వచ్చకొండు వేలకు చేరిందని, అన్ని జిల్లాలలో కలిపి 100 కంపెనీల వరకు ఉన్నాయని శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అన్నారు.

రాష్ట్రం మొత్తంమీద 108 పౌర రైఫిల్ శిక్షణ కేంద్రాలు స్థాపించబడ్డాయని ఆయన అన్నారు.

వ్యభిచార నిరోధక చట్టాన్ని గట్టిగా అమలుజరపడంవలన ఇటువంటినేరాలు చాలా వరకు తగ్గిపోయాయని మంత్రి అన్నారు. జూదచట్టంక్రింద 26479 మంది మీద కేసులు పెట్టబడ్డాయని వారిలో 22742 మందికి శిక్ష విధించబడిందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోయత పోలీసు క్రీడలకు సంబంధించి కూడా మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు.

మహబూబ్ నగర్‌లో నర్సుల హాస్టల్ నిర్మాణానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 — ఆంధ్ర మహిళాసభ ఆధ్వర్యాన రు. 1.25 లక్షల రూపాయల ఖర్చుతో మహబూబ్‌నగర్‌లో నర్సులు - మంత్రసానులకు ఒక హాస్టల్ నిర్మించబడుతుంది.

ఈ హాస్టల్ నిర్మాణానికి మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మూడు ఎకరాల భూమిని విరాళంగా యిచ్చింది. కేంద్ర ప్రభుత్వం రు. 1.20 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఈ హాస్టల్‌కు ఈ నెల 13వ తేదీ సాయంత్రం రాజకుమారి ఫాతిమా ముఖర్రంజా శంకుస్థాపన చేస్తారు.

ఈ హాస్టల్‌లో 60 మంది నర్సులు, మంత్రసానులకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ హాస్టల్ నడపడానికి కావలసిన డబ్బు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. ప్రతి నర్సు మంత్రసానికి నెలకు 60 రూపాయలచొప్పున ఇచ్చే విద్యావేతనం కూడా కేంద్ర ప్రభుత్వమే భరించుతుంది.

హైదరాబాద్, మార్చి 11 — వికింధరాబాదులో షాపుల్లోనూ, ఇళ్ళలోనూ దొంగతనాలు చేస్తున్నారని చెప్పబడుతున్న నలుగురితో కూడిన ఒక దొంగల ముఠాను కేంద్రనేరే స్టేషన్‌వారు నిన్న అరెస్టుచేశారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra printers Ltd., Vijayawada - 2. Editor:Narla VenkateswaraRao.

ఆంధ్ర, తెలంగాణా గ్రామాధికార్ల సంఘ సమాఖ్య సమావేశం

ఈ నెల 20 న రామ్ ప్రతాప్ చాల్ట్రీలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి11—ఆంధ్ర, తెలంగాణా ప్రాంత గ్రామాధికారుల సంఘ సమాఖ్య సమావేశం ఈ నెల 20 వ తేదీన ఇక్కడి రామ్‌ప్రతాప్ చాల్ట్రీలో రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభిస్తారు.

శ్రీయుతులు యల్. లక్ష్మణదాసు, భట్టం శ్రీరామమూర్తి, పి. రామచంద్రారెడ్డి, డి రామచంద్రరావు ప్రభృతులు సభలో ప్రసంగిస్తారు.

తెలంగాణా గ్రామవర్గాల సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 19వ తేదీన లింగంపల్లి కార్యాలయంలో జరుగుతుంది

ఆంధ్ర, తెలంగాణా గ్రామాధికారుల సంఘాల సమాఖ్య విషయ నిర్ణయ సంఘ సమావేశం మధ్యాహ్నం జరుగుతుంది.

మంత్రుల పర్యటన

శ్రీ మీర్ అహమద్

హైదరాబాద్, మార్చి 11—రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ ఈ నెల 13వ తేదీన ఖమ్మం వెడతారు. తరువాత ఆయన పాలేరు వెడతారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి

రాష్ట్ర నీటి పారుదల వ్యవసాయ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఈ నెల 12వ తేదీన విజయవాడ వస్తారు. గన్నవరం తాలూకా వీరవల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తారు. బాపట్ల వ్యవసాయ కళాశాల దినోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. 13వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

కమ్యూనిస్టు డిటెన్యూ రామచంద్రారెడ్డి విడుదల

హైదరాబాద్, మార్చి11—నిర్బంధంలో వుండి చికిత్స పొందుతున్నవారు అతివాద కమ్యూనిస్టునాయకుడు డాక్టర్ పి.రామచంద్రారెడ్డిని బేషరతుగా విడుదల చేసినట్టు తెలుస్తున్నది.

నిర్బంధంలోవున్న మరి నలుగురు వామపక్ష కమ్యూనిస్టులు ప్రస్తుతం ఇంకా చికిత్స పొందుతున్నారని,వారిలో డాక్టర్ ఎలమంచి రాధాకృష్ణమూర్తి, శ్రీ ఎం. రామకృష్ణరావు, బి. రాధాకృష్ణ కూడా వున్నారని తెలుస్తున్నది.

శ్రీ రామచంద్రారెడ్డి అనారోగ్యంగా వున్నందున విడుదల చేశారు. వారి పి. సుందరయ్య సోదరుడు.

ధరవరలు

విజయవాడ, మార్చి 11—

బియ్యం ధరలు

సంబర్లు (కింది) 100 కిగ్రా	76.02
అక్కుక్లు	83.4

ధాన్యం ధరలు

అక్కుక్లు 75 కిగ్రా	29 2
సంబర్లు (కింది)	35.2

అపరాలు

కందులు కొత్తవి 100 కిగ్రా	72.00
మినుములు కొత్తవి	72.00
పెసలు కొత్తవి	84.0
పెసలు పాతవి	84 0
శనగలు	120.00
వేరుశనగకాయ	117.39
వేరుశనగగింజ	352.80
వేరుశెనగపప్పు	175.00

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాం	358.00
,, 10 గ్రాములు	3.85

26 మంది డిటెన్యూల విడుదల

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేడు 26 మంది అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయాలని ఉత్తరువు చేసింది.

డిటెన్యూలకిస్తే కనీసపు కుటుంబ భత్యాన్ని 50 నుంచి 75 రూపాయలకు హెచ్చించడానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది.

అసెంబ్లీలో పోలీస్ శాఖ బడ్జెటు డిమాండ్లపై నేడు చర్చ ప్రారంభమైనప్పుడు ముఖ్యమంత్రి ఈ ప్రకటనచేశారు.

నేటి ఉత్తర్వుతో ఇంతవరకు విడుదలైన డిటెన్యూలసంఖ్య 52. ఇంకా దాదాపు 100 మంది డిటెన్యూలు వున్నారు, వారిలో 19 మంది శాసన సభ్యులు, ముగ్గురు పార్లమెంట్ సభ్యులు వున్నారు. వారు రాష్ట్రంలో వేర్వేరు జైళ్ళలో వున్నారు.

చిత్తూరు జిల్లాకు చెందిన శాసనసభ్యుడు శ్రీ ఎ. పి. వజ్రవేలుచెట్టి అజ్ఞాతవాసంలో వున్నారు. ఆయన ఇంతవరకు ఎట్టుబడలేదు.

రాజమండ్రి సెంట్రల్ జైలులో వున్న డిటెన్యూలందరిని సికిందరాబాద్, హైదరాబాద్ జైళ్ళకు బదిలీ చేయనున్నట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రభుత్వం నేడు జారీచేసిన ఉత్తర్వు ననుసరించి విడుదల కానున్న డిటెన్యూలు వీరు: శ్రీయుతులు ఎస్. సాంబమూర్తి, డి. సుబ్బారావు, ఎన్. పి నాగన్న, టి. రామచంద్రరావు, ఎ. కృష్ణమూర్తి, జి. ఎస్. బాలజీరావ్, జి. వెంకటరాజు, నెక్కలపూడి రామారావు, ఉద్దరాజు రామంతె. సంపత్‌రావు, కె. కిష్టన్న, ఎం. లింగోజీరావు, పి. బాలకృష్ణగౌడ్, డి. గోవిందస్వామి, వై. పుండరీకం, ఎస్. ఎం.రవూఫ్, జి. సి. మునిరత్నం, కొత్తా వెంకటరత్నం, కనగల విశ్వనాథం, పాతూరి వెంకటేశ్వరరావు, బోదేపూడివెంకటేశ్వరరావు, టి. నరసింహయ్య, బి. ఎలమంద, వి. వెంకటదాసు, ఎస్. రాజేశ్వరరావు. శ్రీమతి మాడ కొండ సూర్యావతి.

అమెరికా బ్యాంకులచే వడ్డీరేటు హెచ్చింపు

న్యూయార్క్, మార్చి 11— అమెరికాలో నిన్న పెద్ద తరగతి బ్యాంకులు తమ కనీస వడ్డీ రేటును అయిదునుంచి అయిదున్నర శాతానికి హెచ్చించాయి.

యుగోస్లావియా విదేశ వాణిజ్య మంత్రి శ్రీ జువెరోవిచ్ (ఎడమ చివర) ఇండియా వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్ షాను (ఎడమనుంచి రెండవ వ్యక్తి) ఢిల్లీలో కలుసుకున్నారు

"చాగల్లు పంచాయతీ రద్దుకు రాజకీయ కారణాలేమీ లేవు"

—డాక్టర్ లక్ష్మీనరసయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11—

వరంగల్ జిల్లా చాగల్లు పంచాయతీని రద్దుచేయడంలో ప్రభుత్వం రాజకీయ పక్షపాతంతో వ్యవహరించిందని అసెంబ్లీలో ప్రతిపక్షాలు చేసిన ఆరోపణను పంచాయతీరాజ్ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు ఖండించారు.

శ్రీ యస్. మోహనరావు అడిగిన తక్కువ వ్యవధి అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా ఈ కేసుకు సంబంధించి విచారించిన విస్తృత కలెక్టర్ ఇచ్చిన నివేదికలోని కొన్ని భాగాలను చదివి వినిపించారు. ఈపంచాయతీ, సర్పంచ్ అనేక చట్టవిరుద్ధమైన పనుల్లో పాల్గొన్నారని పంచాయతీ చట్టంలో ఉన్న అధికారాలను అధిగమించి అధికార దుర్వినియోగం చేశారని కలెక్టర్ విచారణలో తెలియజేయబడింది.

పంచాయతీ ఆర్థిక పరిస్థితి బాగా దిగజారిపోయిందని చట్టప్రకారం పంచాయతీ పరిపాలన కొనసాగేపరిస్థితి ఎంతమాత్రంలేకుండాపోయిందని ఆ నివేదికలో తెలియజేయడం జరిగింది. ఆరోపణలు నిస్సందేహంగా ఋజువైనట్టు కలెక్టర్ నివేదికలో స్పష్టం చేయబడింది.

కలెక్టర్ ఈ పంచాయతీ వ్యవహారాలను స్వయంగా విచారణ చేయలేదని, అందుకు జిల్లా పంచాయతీ ఆఫీసరును నియమించారని అనుబంధ ప్రశ్నల సమయంలో ప్రతిపక్ష సభ్యులకు మంత్రి చెప్పారు.

గ్రామసభను సమావేశపరచలేదని, సమావేశానికి హాజరుకాకుండా ఒక సభ్యుడు హాజరుపట్టీలో సంతకంచేశారని, బ్యాంకు నుంచి విడుదలచేసిన 400 రూపాయలకు లెక్కలు చూపలేదని మొదలైన తదితరకారణాలను పురస్కరించుకొని ఈ పంచాయతీని రద్దుచేశారు.

శ్రీ యస్. మోహనరావు మాట్లాడుతూ జిల్లాపంచాయతీ ఆఫీసరు నివేదిక వాస్తవ పరిస్థితులకు భిన్నంగా వున్నదని. కలెక్టర్ స్వయంగా విచారణ జరిపితే అనేక అరోపణలు ఖండించబడేవని. దానికి సాక్ష్యాధారాలుకూడా దొరికేవని అన్నారు. దీనిమీద మళ్ళీ కొత్త విచారణ జరిపించాలని ఆయన కోరారు.

ఈ విషయాన్ని గురించి మళ్ళీ కొత్త విచారణ అనవసరమని, ఒక పంచాయతీకి సంబంధించిన వ్యవహారంలో కలెక్టర్ స్వయంగా విచారణ జరపాలని ఆశించలేమని మంత్రి అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామ సభను సమావేశపరచకపోవడం పంచాయతీ రద్దుకు ఒక కారణమైతే రాష్ట్రంలో అనేక పంచాయతులు రద్దుకావలసి వస్తుందని ఆయన అన్నారు.

పంచాయతీని రద్దుచేయడానికిగల అనేక కారణాలలో అది ఒకటని మంత్రిసమాధానం చెప్పారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు జోక్యం కల్పించుకొని మిగతా కారణాలు కూడా అదే విధంగా న్యాయసమ్మతంగా లేవని అన్నారు. దీనికి సంబంధించిన పంచాయతీ ఇచ్చిన వివరాలకు భిన్నమైన తెనుగు అనువాదం పంచాయతీ అఫీసర్ ఇచ్చారని అని ఆయన ప్రశ్నించారు. ఆ పనిచేసిన్నట్టయితే కలెక్టర్ తన నిర్ణయానికి వచ్చి ఉండేవారు కాదని ఆయన అన్నారు. అదే విధంగా మిగతా విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ పంచాయతీ రద్దుకు రాజకీయకారణాలే ముఖ్యమని తెలుస్తున్నదని ఆయన అన్నారు.

అందుచేత ఈ కేసును తిరిగి విచారించి వాస్తవాన్ని తెలుసుకోవలసిందిగా తానుకోరుతున్నానని అంతేగాని ఆ సర్వే చేసి తిరిగి అధికారాన్ని కట్టపెట్టడం తన ఉద్దేశ్యమెంతమాత్రం కాదని ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథం కూడా ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించవలసిందిగా మంత్రిని కోరారు.

కాని మంత్రి మాత్రం ఈ పంచాయతీ రద్దుకు రాజకీయ కారణాలు ఉన్నాయనే ఆరోపణను ఖండించారు. దీంట్లో ఆర్థిక సంబంధమైన అనేక అవకతవకలు ఉన్నాయని ఆయన చెప్పారు.

శ్రీ యస్. ప్రసాదరావు మాట్లాడుతూ 400 రూపాయలకు లెక్కలు చెప్పనందుకు పంచాయతీని రద్దుచేసినప్పుడు ఒక సర్పంచ్ 3000 రూపాయలకు లెక్కా చెప్పనప్పుడు మంత్రి చర్య తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఈ పంచాయతి రద్దుకు రాజకీయ కారణాలు స్పష్టంగా కనపడుతున్నాయని ఆయన అన్నారు.

బెంగాల్ పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

వచ్చి లాఠీఛార్జీనీ దుండగులను బెదరగొట్టారు.

బారక్‌పూర్ సబ్ డివిజన్‌లో కమర్హతి మున్సిపల్ ఆఫీసుపై నేడు ప్రదర్శకులు దాడి చేసి కుర్చీలు, బల్లలు మొదలైన వాటిని ధ్వంసం చేసి రికార్డులు తగులబెట్టారు. ఇదే సబ్‌డివిజన్‌లోని బెద్దోరియాలోకూడా పరిస్థితి ఇంకా దారిన పడలేదని అధికారులు అన్నారు.

కర్ఫ్యూ ఉత్తర్వులు

ఉత్తర, మధ్యకలకత్తాలోని ఎనిమిది పోలీసు స్టేషన్‌ల క్రిందున్న ప్రాంతాలలో రాత్రిపేళలో కర్ఫ్యూను అమలుచేస్తూ పోలీసు కమిషనర్ నేడు ఉత్తర్వులిచ్చారు.

కలకత్తాలోని పాలసరఫరా కేంద్రాలకు నిప్పు

ఉత్తర కలకత్తాలోని అనేక పాలసరఫరా కేంద్రాలకు, దండం రైల్వేస్టేషన్ మాస్టర్ ఆఫీసుకు, బారానగర్‌లోని ఒక పోస్టాఫీసుకు ప్రదర్శకులు నిన్న నిప్పుపెట్టారు.

పెరంపూర్ ప్రాంతంలో కర్ఫ్యూనిబంధనలు అమలులోవున్నా అక్కడి రైల్వేస్టేషన్‌లోని గుడ్సు ఆఫీసును రాత్రి 10 గంటల ప్రాంతంలో ప్రదర్శకులు దగ్ధంచేశారు. దహనకాండవల్ల విశేషనష్టం సంభవించినట్టు అధికారులు అంచనా వేశారు.

ఇద్దరు క్షతగాత్రుల మృతి

పోలీసు కాల్పులవల్లగాయపడిఆస్పత్రిలో చేర్చబడిన వారిలో ఇద్దరు నిన్నరాత్రి ఉత్తర కలకత్తాలో మరణించినట్టు అధికారులు వెల్లడించారు.

వీరితో కలిపి మరణించిన పౌరుల సంఖ్య 14కు పెరిగింది. వీరుకాక ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌నుకూడా మరణించారు.

రైల్వే ఆస్తిపాస్తులకు విశేష నష్టం

నిన్న ప్రదర్శకుల దౌర్జన్యాలు. విశృంఖల విహారం, అరాజక చర్యల ఫలితంగా రైల్వే ఆస్తులకు, భవనాలకు విశేష నష్టం కలిగినట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటన చేశారు.

రెండు ప్యాసింజరు రైళ్ళలోని మొత్తం 19 పెట్టెలకు నిప్పుపెట్టడం జరిగింది. అనేక స్టేషన్ క్యాబిన్లకు, గుడ్సు షెడ్డులకు నిప్పుపెట్టడం జరిగింది. రైలు పట్టాలను దండదీయడం, సిగ్నలింగు పరికరాలను ధ్వంసం చేయడం కూడా జరిగింది.

అనేకచోట్ల రోడ్లు, దౌర్జన్యవాదులు రైలు కట్టపై ఆటంకాలను ఏర్పరచి రైళ్ళు రాకపోకలకు అవరోధం కల్గించారు. పిష్ పట్టీలను తొలగించడం, బైలాయింపు జరిపి, రైళ్ళను నిలిపివేయడం వంటి సంఘటనలు కూడా జరిగాయి. 10 ఎలక్ట్రిక్ మల్టిపుల్‌పెట్టెలతో సహా నేటి సంఘటనలలో 37 రైలు పెట్టెలు ధ్వంసమైనట్టు అధికారులు వెల్లడించారు.

పాకిస్తాన్ నిర్బంధించిన నౌకల మార్పిడి సమస్య

దౌత్యస్థాయి చర్చలలో పరిష్కారం కాగలదని మంత్రి శ్రీ షా ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 11—

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా నిర్బంధించబడిన పాకిస్తాన్ ఓడలను వాటిలోవున్న సరకును వినిమయం చేసుకొనే విషయం దౌత్య ప్రతినిధి వర్గాలద్వారా, అంతర్జాతీయ సంస్థల ద్వారా, భవిష్యత్తులో ఇండియా పాకిస్తాన్‌లమధ్య జరగనున్న సమావేశాలలో చర్చించ బడుతుందనిఅన్నారు.

మనము ఈవిషయంలో ఒక పరిష్కార మార్గానికిరాగలమని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి నిర్బంధింపబడిన నౌకల విషయం కాశ్మీర్ సమస్యతో పాటు చర్చించ బడగలదని చేసిన ప్రకటనను శ్రీ హేంబారువా ప్రస్తావించారు. పాకిస్తాన్ సృష్టించిన ఈ ప్రతిబంధనను తొలగించడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకోబోతున్నదని ఆయన అడిగారు.

పాకిస్తాన్ దృక్పథాన్ని ప్రభుత్వం ఇదివరకే సభకు తెలియ పరచిందని శ్రీ షా అన్నారు.

రెండుదేశాలమధ్య మంత్రుల స్థాయిలో జరిగిన చర్చల అనంతరం విడుదల జేసిన సంయుక్త ప్రకటననుబట్టి మరొక సమావేశం జరిగగలదని తెలుస్తున్నదని ఆయన అన్నారు. రావల్పిండి చర్చల సందర్భంలో కూడా దౌత్య వర్గాలద్వారా జరిగే అభివృద్ధిని మనము కాదనలేదని శ్రీ షా అన్నారు.

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	330.00
పాతవి	390.00
గాలకొల్లలో కొత్తవి	320.00
పాతవి	370.00
అమలాపురం పాతవి	360.0
కొత్తవి	300.0
ముమ్మిడివరం పాతవి	68.00

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్, మార్చి 11— మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య : గ్రామ పంచాయతీలకు కలెక్టర్ వెళ్లి విచారిస్తారు సార్! ఎక్కడున్నా. ఆయన అన్నీ హైరెవెల్...

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య : లేదండి ? "దట్ నాట్ ఎ రైట్" ఉద్భవించదు.

శ్రీ పోతుల గున్నయ్య : సబ్ ఇన్‌స్పెక్టర్లకు ఏవోకొన్ని అదాయాలు వుంటాయి.

శ్రీ పోతుల గున్నయ్య : పోలీస్ జవానుకు ఒక్కొక్కరికి పది మంది పిల్లలు అర్థమౌ ?...

ఉప్పుగా మారిపోయిన ఎరువులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— నాలుగు లారీల ఎరువులు మామూలు ఉప్పుకింద విచిత్రంగా మారిపోయిన సంఘటనను రాష్ట్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ జి. సి. కొండయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, కడచిన సంవత్సరం అక్టోబర్ అయిదవ తేదీన నెల్లూరు జిల్లా భీమవరపల్లి చెక్ పోస్టువద్ద స్పెషల్ కమర్షియల్ టాక్స్ అధికారులు ఎరువులను తీసుకెళుతున్న నాలుగులారీలను పట్టుకొన్నారని తెలిపారు.

లారీలను తనిఖీచేయడానికి నాయుడుపేటలోని స్పెషల్ కమర్షియల్ టాక్స్ అధికారి అనుమతిని పొందవలసివచ్చినదిగా చెక్‌పోస్టువద్దవున్న అధికారి, వ్యవసాయ విస్తరణాధికారికి సూచించారు, అదే విధంగా వ్యవసాయ విస్తరణాధికారి అనుమతిని పొంది, పంచాయతిదార్ల సమక్షంలో లారీలను తనిఖీచేశారు.

అయితే లారీలలో ఎరువులు లేవు. మామూలు ఉప్పుపుండడం ఆ అధికారికి విస్మయం కలిగించినది.

అనుబంధ ప్రశ్నలకు జవాబుచెబుతూ నేను చాలా అనుమానాస్పదంగా వున్నట్టు కన్పిస్తున్నదని, డిపార్టుమెంటల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని అన్నారు

ఏదైనా లొసుగు జరిగివున్నపక్షంలో అందుకు బాధ్యులైన అధికారులను తీవ్రంగా శిక్షించడం జరగగలదని మంత్రి హామీ నిచ్చారు.

క్రీడాభిరామం :

రేపల్లెలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

కిరీం జట్టుకు విజయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, మార్చి 11—రేపల్లె తాలూకా క్లబ్ ఆధ్వర్యాన ఈ నెల ఒకటి నుంచి ఆరవ తేదీ వరకు అఖిలభారత బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. జూనియర్ రౌండ్‌ను మద్రాసుకు చెందిన కరీం ఫైవ్స్‌వారు గెలుచుకొన్నారు. మేజర్ రౌండ్‌ను "ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ-పెరంబూర్" వారు గెలుచుకొన్నారు. రన్నర్స్ : ఆర్.ఆర్.సి.ఐ. సికింద్రాబాద్.

డబుల్స్: విన్నర్స్: కరీం డబుల్స్ : రన్నర్స్ : బల్లయ్య డబుల్స్.

గెలుపొందిన వారికి బహుమతులను రేపల్లె పి. డబ్లు. డి. అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ వి. సుబ్బారావు ప్రదానం చేశారు. సభ సెక్రటరీ శ్రీ యడం చన్నయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. రామచంద్రరావు వందనసమర్పణ చేశారు.

కాకినాడలో టెన్నిస్ లీగ్‌పోటీలు

కాకినాడ, మార్చి 11— కాకినాడ టౌన్ హాల్ ఆధ్వర్యం కింద స్థానిక క్లబ్‌లచే ఇటీవల నిర్వహించబడిన టెన్నిస్ లీగ్ పోటీలలో టౌన్‌హాల్ ప్రథమ స్థానం గెల్చుకుంది. కాస్మో పాలిటన్ క్లబ్ రన్నర్స్‌గా వచ్చాక రంగరాయ వైద్య కళాశాలకు తృతీయస్థానం లభించింది.

బహుమతి ప్రదానోత్సవంలో టౌన్‌హాల్ కార్యదర్శి శ్రీ ఎస్. పార్థసారథి అతిథులను ఆహ్వానించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ లక్కరాజు సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీ మాదిరెడ్డి సీతారామయ్య విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

కాకినాడ వైద్య కళాశాలలో వార్షిక ఆటల దినోత్సవం

కాకినాడ, మార్చి 11 — కాకినాడ రంగరాయ వైద్యకళాశాల ఎనిమిదవ వార్షిక ఆటల పోటీల దినోత్సవానికి రాష్ట్ర ప్రత్యేక పోలీసు శాఖ కెప్టెన్ బి. నాగిరెడ్డి అధ్యక్షత వహిస్తూ, శరీర పటుత్వం, ఆటల, మానసిక ఏకాగ్రత ఇవన్నీ డాక్టర్లకు అవసరమని ఆయన అన్నారు.

వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామచంద్రరావు ఆటలపోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

వైద్యకళాశాల విద్యార్థి ఆర్. రంగారావు వ్యక్తిగత చాంపియన్ షిప్ గెల్చుకొన్నారు. విద్యార్థినులలో కుమారి వీణాకుమారి గెల్చుకున్నారు.

ఈఉత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. శ్రీమతి రత్నారెడ్డి బహుమతులు వంచిపెట్టారు.

డాక్టర్ డి. గంగాధరం వందన సమర్పణ గావించారు.

కాళహస్తి సమితి ప్రాథమిక ఉపాధ్యాయుల ఆటలపోటీలు

కాళహస్తి, మార్చి 11— కాళహస్తి సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం చతుర్థ వార్షికోత్సవం సందర్భాన ఉపాధ్యాయు, ఉపాధ్యాయినులకు ఆటల పోటీలు స్థానిక ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఆదివారం జరిగాయి. పాఠశాల ప్రధాన వ్యాయామోపాధ్యాయులు శ్రీ టి. ఎస్. సుబ్రహ్మణ్యం పోటీలను జయప్రదంగా నిర్వహించారు. శ్రీ డి. రంగయ్యశెట్టి గెలుపొందారు.సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. పురుషోత్తం వందన సమర్పణతో పోటీలు ముగిశాయి.

హైదరాబాద్‌లో ఇద్దరు వ్యాపారుల అరెస్టు

స్వయంగా దొంగతనం చేసి పోలీసులకు రిపోర్ట్ ఇచ్చిన వైనం

హైదరాబాద్, మార్చి 11— సెంట్రల్ క్రైమ్‌స్టేషన్ నగరంలో నిన్న ఒక వ్యాపారిని, అతని స్నేహితుణ్ణి అరెస్ట్ చేసింది. 1963లోస్తాం బియ్యాన్ని వీరు దొంగతనంగా కాజేసి తమ బియ్యాన్ని దొంగలు కాజేశారని వారు పోలీసులకు రిపోర్టు చేశారు.

మూడుమాసాలక్రితం స్పెషల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఈ వ్యాపారికి చెందిన గోదామును సీలుచేసింది. వీరిప్పుడు ఆ గోదామును పగులగొట్టి తామే స్వయంగా బియ్యాన్ని కాజేసి ఎవరో దొంగతనం చేసినట్టు పోలీసులకు రిపోర్ట్‌చేశారని వారిని అరెస్ట్‌చేయడం జరిగింది.

హర్యానాప్రాంతం

(1 వ పేజీ తరువాయి)

చేస్తూ అకాలినాయకుడు సత్‌పరేసింగ్ నిన్న ఒక ప్రకటన చేశారు.

సోదరులుగా మెలుగుతున్న హిందువులకు, సిఖ్ములకుమధ్య విభేదాల కల్పనకు మత, ప్రాంత వ్యతిరేకమైన శక్తులు ప్రయత్నిస్తున్నవని, ఈ ఎత్తుగడలను సాగనీయరాదని ఆయన అన్నారు.

సుబా కోర్కెను ఆమోదించడం ద్వారా కాంగ్రెసు కార్యవర్గం సుహృద్భావ వాతావరణాన్ని వ్యక్తంచేసినదని, ఈ వాతావరణం కాపాడడానికే తాను ప్రయత్నించగలనని ఆయన అన్నారు.

కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయం వల్ల హర్యానాన్ని వ్యతిరేకిస్తూ రారాసింగ్ అనయాయులలో ప్రముఖులైన సంతోక్‌సింగ్, బూటాసింగ్ నిన్న ప్రకటన